
Volume II-Issue ii

# విద్యార్థి వెలుగు

FEBRUARY- 2019



# Exams

సంపాదకీయం

# పిలాతు నీతి

**"ఈ నీతిమంతుని రక్తమును గూర్చి నేను నిరపరాధిని, మీరే చూచుకొనుడి" – పిలాతు**

పిలాతు జనసమూహం ఎదుట చేతులు కడుగుకోవడం హాస్యాస్పదంగానూ, ఆశ్చర్యంగానూ, ఆలోచింప చేసే చర్యగానూ కనిపిస్తుంది. యేసుక్రీస్తును సిలువ వేయమని కేకలు వేస్తున్నప్పుడు, అల్లరి ఎక్కువవుతుందని తన వలన ప్రయోజనం ఏమీలేదని తెలిసుకొని క్రీస్తును సిలువ శిక్షకు అప్పగించడంలో తాను నిరపరాధిగా దేవుని ఎదుటకంటే ప్రజల ఎదుట కనపరచుకోవడానికి సూచనగా చేతులు కడుగుకుంటాడు. పొంతి పిలాతు ద్వితీయోపదేశ కాండములోని 21వ అధ్యాయమునందలి మొదట భాగములోని విషయమును అవసరానికి తగినట్లుగా ఉపయోగించుకున్నట్లు తెలుస్తుంది. క్రీస్తు శకము 6వ సంవత్సరంలో అర్కెలాయును యూదా దేశపు ప్రభుత్వము నుండి రోమీయులు తొలగించిన తరువాత యూదా ప్రాంతమును పరిపాలించిన ఐదవ గవర్నర్ ఇతడు. పరిపాలన అంతా రక్తపు మరకలతో నిండినదిగా కనిపిస్తుంది. యెరూషలేము దేవాలయమునందు అర్పింపబడిన సొమ్మును తీసుకోవడానికి ప్రయత్నించినప్పుడు యూదులు తిరుగుబాటు చేయగా వారిని నిర్దాక్షిణ్యంగా చంపించి రక్తపాతం సృష్టిస్తాడు. గలిలయ ప్రజలను అణిచివేయడానికి బలిపీఠము దగ్గరే వారిని హతమారుస్తాడు. (లూకా 13:1). రక్త చరిత్ర కలిగిన పిలాతు తాను నిరపరాధిగా చేతులు కడుగుకోవడం, దానికి ధర్మశాస్త్రాన్ని ఆసరా చేసుకోవడం ఎంతైనా ఆలోచించదగిన విషయం.

నేటి సమాజంలో, ప్రభుత్వాలలో, న్యాయస్థానాలలో, చివరకు క్రైస్తవ సమాజంలో కూడా ఈ పిలాతు నీతి నీడల క్రీడలు కనిపిస్తున్నాయి. 24 డిశంబరు 2008 లో ఒడిశాలోని కాంధమాల్ జిల్లాలో చెలరేగిన హింసను సభ్య సమాజం మౌనంగా చూస్తూనే ఉంది. ఈ హింసలో ఇళ్ళు కాలి బూడిదగా మిగిలాయి, గ్రామాలు దోచుకోబడ్డాయి, దేవుని సేవకులు, యేసును నమ్మిన ప్రజలు క్రూరంగా చంపబడ్డారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలు ఊచకోతకు గురయ్యారు. ఈ సభ్య సమాజం సంతాపం ప్రకటించి చేతులు కడుగుకొని పిలాతునీతిని చాటింది.

రెండు పూటల భోజనం, దుస్తులు, నివాసము, త్రాగునీరు, పరిశుభ్రమైన గాలి, విద్య, ఆరోగ్యం ప్రతి దేశంలోనూ ప్రతి మానవుని కనీస అవసరాలు. మన దేశంలో కూడా. ప్రతి రోజు 2300 మంది త్రాగునీటి ద్వారా వచ్చే వ్యాధులతో మరణిస్తున్నారు. దేవుడిచ్చిన వనరుల విషయంలో ప్రభుత్వాలు మౌనంగా చేతులు కడుగుకొని పిలాతు నీతిని ప్రదర్శిస్తున్నాయి. గోదావరి జిల్లా ఉప్పెన ధాటికి 1839లో 2లక్షల మంది ప్రజలు ప్రవాహంలో ప్రాణాలు విడిచినపుడు సర్ ఆర్థర్ కాటన్ 1846లో ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మాణం ప్రారంభించి దానిని 1852లో పూర్తి చేసి ప్రజల కష్టాలకు చరమగీతం పాడారు. చేతులు కడుగుకొనేవాడు కాదు కానీ ఖాళీలో నిలిచేవాడే నాయకుడు.

సుప్రీంకోర్టు సెప్టెంబరు 6, '18న IPC 377కు హేతుబద్ధత లేదని తీర్పునివ్వగా, స్వల్ప వ్యవధిలోనే IPC497 వ సెక్షను కొట్టివేస్తూ మరొక తీర్పునిచ్చి అపవిత్రతకు తెరతీసింది. కారణాలేమైనా నేరం నాదికాదని పిలాతు నీతిని పునరుద్ఘాటించింది.

క్రైస్తవ సమాజాన్ని పరిశీలిస్తే నేను కాదు, నేను లేను, నాకు తెలియదు అనే పదాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

'నేను దేశమును పాడుచేయకుండునట్లు ప్రాకారమును దిట్టపరచుటకును, బద్దలైన సందులలో నిలుచుటకును, తగినవాడెవడని నేను ఎంత విచారించినను ఒకడైనను కనబడలేదు.' యెహెజ్కేలు 22:30.

'మయూర్ భంజ్ మెసెంజర్స్' వార్తా పత్రికా వ్యాసంలో విలాసవంతమైన జీవితాలు విడిచి భారతదేశంలో కుష్టువారి మధ్య సేవ చేయడానికి 1890లో వచ్చిన కేట్ అలెన్ బై, 1949లో వచ్చిన వేరా స్టీవెన్స్, 1952లో వచ్చిన ఆలివ్ ఆల్‌కార్న్.... మొదలగు మహిళా మిషనరీల జీవితాలు వివరించబడ్డాయి. వీరంతా బద్దలైన బండ సందులలో నిలుచుటకు ఇష్టపడినవారు.

వంటరితనం, ఆకలి, వెలివేత, ప్రాణముండగానే అంత్యక్రియలు చేయడానికి సిద్ధపడే ప్రజల మధ్య జీవచ్ఛవాలుగా బ్రతుకీడుస్తున్న వారికి సేవ చేయడానికి, వారి గాయాలు కడిగి కట్టు కట్టడానికి ఆస్ట్రేలియా నుండి ఒక కుటుంబం ఒడిశా వచ్చి వారి జీవితాలను ప్రభువుకు సమర్పించుకున్నారు. దర్శనం కలిగి, వాక్యానికిని తమ్మును తాము అప్పగించుకొని దేవుని తత్వాన్ని ఎరిగి కుటుంబంగ సేవచేసి బద్దలైన బ్రతుకుల మధ్యలో నిలిచి జనవరి 22, 1999 రాత్రి సరిగ్గా ఇరవై సంవత్సరాల క్రితం స్టెయిన్స్ తన ఇద్దరు కుమారులతో సహా అగ్నికి వెలుగిచ్చి సాక్ష్యాన్ని మిగిల్చాడు. పిలాతు నీతి నివ్వెరపోయింది.

అప్పుడప్పుడు (ఎప్పుడూ) మన జీవితాలలో దోబూచులాడే ఈ పిలాతు నీతి నివ్వెర పోయేలా ప్రభువు పిలుపునకు, వాక్యానికి, ఆయన తత్వానికి అప్పగించుకొని వెలుగునిచ్చే జీవితాన్ని జీవిద్దాం.

– విజయ్ ప్రసాద్

VIDYARTHI VELUGU
FEBRUARY 2019
A publication of the UESI-TS Publication Trust

# contents




Exams 04



దేవుడు తోడుగా ఉంటే... 06



విశ్వాసమైనా, విద్య అయినా.... ఫలాలే ముఖ్యం 12



Be a Touchstone 18

## UESI-TS Account Details

Account Name: UESI-TS
Bank: State Bank of India
Branch: Barkatpura
A/c. No.:35233350086
IFSC code: SBIN0007641
Kindly inform office or SMS after deposit to

Ph. 7386598974/ 8074042465


## TOPICS:

March - Knowing and Doing God's Will

## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Sudhir Kumar Gaddam, Hyderabad.
Managing Editor:
Mr. Vijay Prasad, Hyderabad.
Litt. Dept. Secretary:
Mr. David Bollampally, Hyderabad.
Members:
Dr. Mercy Sujatha, Hyderabad.
Mrs. Ruth Vinay, Rangareddy.
Mr. Michael Fernandez, Hyderabad.
Mr. Simon, Hyderabad.
Mr. Enoch.Y., Khammam.

Note: Please send your write-ups on or before 15th of every month to: editorvv2018@gmail.com




Many students including believing students go through stress, depression, exam fever or tension and anxiety at the time of examinations. In this article we will see the biblical solutions on 'how to overcome these issues' and 'how to honour God in studies and exams from the Word of God.

**Overcoming stress:**

Stress means- 'a state of mental or emotional strain'. Another meaning is that 'it is a pressure exerted on a person for the purpose of compulsion'. By depending on God completely, by planning and executing everything properly with the help of God we can overcome the stress. Remember that 'Our help comes from the Lord alone' (Ps 121:1) and The Lord is our true helper' (Heb. 13:6). 'We have to look to the Lord and His strength' (Ps l05:4). If we depend on God, He will increase our ability to study' like Daniel his friends (Dan: 1:9,17).

**Overcoming depression:**

Depression means 'severe despondency and dejection, especially when long-lasting'. Charles Spurgeon says 'before any great achievement, some measure of depression is very usual'. It is normal to have times of depression, but God will rescue us out of them. Let us refuse to dwell on our past failures, past mistakes or the impossibilities our circumstances (I Cor. 15:57) and let us recall our past victories and remember that God has been faithful to me in the past (Phil. 3:13-14). Remember that God never puts His children to shame (1 Pet 2:6). God can do miracles. Nothing is impossible. God is stronger than you think. Exams are nothing to God (Ps 91:7). When Elijah was in great depressive condition, God had strengthened him. Our perspective of life should be like this. Never lose sight of what is really important. Exams are temporary. But Serving God and Seeking God have value for eternity.



## Overcoming exam tension/exam fever:

It is a mental or emotional strain. Usually students face this, due to lack of confidence in the subjects and lack of time management. If we plan like ants in Prov 6:6-11 and if we look to God, we can overcome this situation. "When you have a problem, don't run to the phone but run to the throne of God". "Don't tell God how big your storm is, tell the storm how big GOD is".

## Overcoming anxiety:

It is a feeling of being anxious. In Matt. 5:25-34, God says 'don't worry or don't be anxious about your life'. God knows and God meets all our needs. In Mat. 6:33-34 we can see the true key to success - Seek first His kingdom and righteousness, and all these things given to you as well. God knows the best (Jer.32:27) God's ways are higher than ours (Is. 55:9). Never lose sight of what is really important. Exams are temporary. But serving God and seeking God have this value for eternity.

## Overcoming temptations:

In our day-to-day life as believers we face many temptations, in exams also we will face temptations. Don't listen to the worldly advice. When everyone around us is doing things on their own way, we will succeed in a different way-trusting God, not ourselves. (Ps.136:l), Copying in exams is a sin. Sin may be small or big. Sin is Sin in the sight of holy God. God can't tolerate this. Dont forget, one day we are going to stand before God. So let us be honest, sincere and faithful to God in this area. Then God will definitely bless us.



## Honouring God:

The greatest purpose of our life should be to glorify God and to fulfill His will. Everything in our life can be done with a desire to bring more glory to God. We are created to bring glory to God (Isa. 43:7), The Holy Spirit indwells in us, fills us, empowers us, and seals us so that His presence can mark us in a way that brings greater glory to God (Eph. 1:13-14}. We should be faithful to the academic calling that God has placed in our lives (I Cor. 2:9). If we honour God,
we will receive the reward from God as "Well done, good and faithful servant" (Matt 25:14-30).

## Conclusion:

Let us remember our great and almighty God. Depend on God completely and on His guidance, then we can overcome stress, depression, tension, anxiety, temptations in exams and we can bring honour and glory to our all mighty and all-knowing God. May God help you in upcoming exams.

**- Bro. Solomanraj,**
**Hyderabad.**

వాక్యాధారం

# దేవుడు తోడుగా ఉంటే...



"యోసేపు దాసుడుగా అమ్మబడెను
వారు సంకెళ్ళ చేత అతని కాళ్ళు నొప్పించిరి
ఇనుము అతని ప్రాణమును బాధించెను
అతడు చెప్పిన సంగతి నెరవేరు వరకు
యెహోవా వాక్కు అతని పరిశోధించుచుండెను."

– దేవుని కోసం యదార్థంగా జీవించే ప్రతి ఒక్కరికి ఇలాంటి అననుకూలమైన పరిస్థితులు వస్తాయి అనేది చాలా సుస్పష్టం. అయితే వీటన్నిటి వెనుక దేవుని యొక్క గొప్ప ఉద్దేశ్యం ఉంది అని మనం గ్రహించాలి.

– యోసేపు తనకు వచ్చిన కలలు తన అన్నలకు చెప్పడానికి గల కారణం సాధారణంగా అందరిలాగా తను కూడా చాలా ఆశ్చర్యానికి గురై దానిని చెప్పి ఉంటాడు. అయితే అది వారిలో పగ పుట్టిస్తుందని అనుకొని ఉండకపోవచ్చు. అంతేకాదు తండ్రి కూడా గద్దించినట్లుగా, మనస్సులో ఉంచుకున్నట్లుగా మనం చూస్తాము.

– యోసేపు కూడా అది ఒక గొప్ప దేవుని ప్రణాళిక అని ఆ సమయంలో అనుకొని ఉండకపోవచ్చు కాని ఏమైనప్పటికి అది దేవుని యొక్క గొప్ప ఉద్దేశ్యాన్ని కలల రూపంలో యోసేపుకు వచ్చాయి అని మనం గ్రహించవచ్చు. అందరి జీవితాలలో ఇలా కలల రూపంలో దేవుని యొక్క ఉద్దేశ్యం తెలుపబడుతుంది అని అనుకోకూడదు. దేవుడు ప్రత్యక్షపరచి చేసే విధానంలోనే ఉంటుంది తప్ప అనుకున్న విధంగా ఉండదు.

– దేవుని యొక్క ప్రణాళికలు చాలాసార్లు సాధారణంగాకాక భిన్నంగా ఉంటాయి. అవి మనం దేవుని వాక్యంలో యేసు తల్లియైన మరియ తండ్రియైన యోసేపు జీవితంలో చూడవచ్చు.

– చాలాసార్లు ఒక క్రమపద్ధతిలో సాగుతున్న మన జీవితాలలో ఏదైనా అంతరాయం కల్గినప్పుడు మనకు కొంచెం విసుగు, భయము, అవిశ్వాసం వంటి భావాలతో దాని పట్ల ప్రతిస్పందిస్తూ ఉంటాము. అయితే దేవుడు అనేక అవకాశాల ద్వారా మనలను ఆశ్చర్యపరుస్తుంటాడు.

– చాలాసార్లు మనకు వచ్చే చాలా అననుకూల పరిస్థితులు ఆశీర్వాద కారణంగా ఉంటాయి అనే దానిలో సందేహం లేదు.

– యోసేపు జీవితం సాఫీగా సాగిపోతుంది. చెడుతనాన్ని

సహించలేకపోవడం అన్నలను సరిచేయాలి అనే మంచి ఉద్దేశ్యంతో తండ్రికి విషయాలు చేరవేయడం చేసేవాడు. ఆత్మీయమైన సంగతులు బహుశా తండ్రి యొద్దనే నేర్చుకొని ఉంటాడు.

– నీ, నా జీవితాలలో ఈ మంచి ఉద్దేశ్యం ఉంటే ఎంత మంచిది! వ్యక్తి తప్పు చేస్తే దానిని మంచి ఉద్దేశ్యంతో సరిచేయడానికి బదులు అవకాశమున్న ప్రతిచోట ఆ వ్యక్తి యొక్క వ్యక్తిత్వాన్ని గాయపరచడం మంచిది కాదు. దీని ఫలితంగా అసూయ, ప్రేమ చల్లారిపోవడం అసలు జరిగిన దానికంటే చాలా ఎక్కువగా ఆ వ్యక్తి నష్టపోవడం జరుగుతుంది.

– యోసేపు జీవితంలో కుటుంబం నుండి ఎడబాటు, తనను అమితంగా ప్రేమించే తన తండ్రి నుండి దూరమవడం, తన సొంత అన్నలు ద్వేషించడం ఇంతకంటే ఘోరం మరియొకటి ఉండదు.

– అయితే అతనిని బానిసగా ఇష్మాయేలీయులకు అమ్మివేశారు. అది కప్పిపుచ్చుకోవడానికి ఒక అబద్ధం తండ్రికి చెప్పారు. ఆ తర్వాత కొన్ని దినాల తర్వాత వారంతా యోసేపును మర్చిపోయారు.

– అయితే ఇక్కడ ఇష్మాయేలీయుల యొద్ద పోతీఫరు అనే ఫరో సేనాధిపతి అతనిని కొని తన ఇంటి పనికి ఉంచుకున్నట్లుగా చూస్తాము. ఒక అబద్ధంతో తండ్రిని మర్చిపోయేలా చేసారు వారు కూడా మర్చిపోయారు.

– అయితే దేవుడు అతనికి తోడుగా ఉన్నాడు. అంతేకాదు అతడు వర్ధిల్లుతున్నాడు బానిసగా ఉన్న వ్యక్తి వర్ధిల్లుతున్నాడు. అతడు చేసిన ప్రతి పనిలో విజయం వస్తుంది అది తన యజమానుడు గ్రహించాడు.

– చాలాసార్లు మనకు ఈ ఆలోచన కల్గుతుంటుంది. Why God allowed me to be badly treated though I am faithful and having integrity and devoted to God అయితే దేవుడు మనతో ఉన్నాడు అని జ్ఞాపకం ఉంచుకోము.

– ఇలాంటి పరిస్థితులలో దేవుని యొక్క మరియొ-ఒక కోణాన్ని మనం చూస్తే దేవుడు మనతో ఉండి అకారణంగా మనల్ని ఎవరైనా బాధిస్తున్నప్పటికి వాటిలో నుండి మనలను పరిపక్వతలోనికి నడిపిస్తుంటాడు. వీటిని మనం దేవుని ప్రణాళికలో భాగమే అని అనుకోవాలి. ఇవి మన పరిణితికి, అభివృద్ధికి దోహదపడతాయి.

– అప్పగించిన ప్రతి పనిని నమ్మకంగా మంచి గృహనిర్వాహకునిగా చేస్తు వచ్చాడు మనస్సులో ఎంతో వేదన ఉన్నా తన పనిలోను, నిబద్ధతలోను, దేవుని పట్ల తనకున్న ఏకాగ్రతలోను, తనకున్న తృష్ణలోను ఏ మార్పు కలుగలేదు.

– యోసేపుకు దేవుడు తోడుగా ఉన్నాడు. యోసేపు కూడా దేవునితో ఉన్నాడు. చాలాసార్లు ఇది మనలో లోపిస్తుంది. దేవుడు మనతో, మనలో ఉండడానికి ఇష్టపడుతుంటాడు కాని మనం వేరే వాటితో ఉండటానికి పరుగులు పెడుతుంటాము. అందువలన దేవుని యొక్క ఉద్దేశ్యాలను తెలుసుకోలేకపోతుంటాము. దేవుడు అనుమతించే ప్రతి పరిస్థితికి తలవంచడం మనకు ఆశీర్వాదకరం.

– Development and Success ఇలాంటి పరిస్థితులలో దేవుడు యోసేపుకు ఒక పరీక్ష పెట్టాడు. అయితే యధార్థత కల్గిన యోసేపు దేవుడు పాపాన్ని ఎలా ద్వేషించాడో అలాగే ద్వేషించాడు. యధార్థత అనేది మన మనస్సుకు సంబంధించినది. అది మనం కల్గి ఉంటే పాపం పట్ల చాలా ముందు జాగ్రత్తతో ఉంటాము. పాపం యొక్క ప్రభావం ఉంది కాబట్టి దానిని ఎదుర్కొంటు ఉండాలి అనే స్పృహ అవసరం. అంతేకాదు దేవుడు మనకు సహాయంగా ఉంటాడు. పాపం పట్ల యోసేపుకు ఉన్న దృక్పథం మనలో ఉండాలి. అది దేవునికి వ్యతిరేకమైనది అనే ఆలోచన మనకు ఉండాలి.

– యధార్థంగా నిలిచాడు. ఫలితంగా మరింత క్లిష్టమైన పరిస్థితులలోనికి వెళ్ళిపోవాల్సి వచ్చింది. దేవుడు అది అతని జీవితంలో అనుమతించాడు పాపం చేయకుండా ఎదురొడ్డి నిలబడితే జైలుకు వెళ్ళాల్సి వచ్చింది.

– ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో కూడా దేవుడు అతనితో ఉన్నాడు అతడు కూడా దేవునితో ఉన్నాడు అందువలన చెరసాల అధిపతికి యోసేపు మీద మంచి మనస్సు వచ్చేలా చేశాడు.

– మన పితరుల జీవితాలను పరిశీలిస్తే యోసేపు వలె బాధింపబడ్డారు అయినను వారిలో యధార్థత ఎక్కడా లోపించలేదు, విశ్వాసం కొరవపడలేదు, పాపంలో పడిపోవడం జరగలేదు. కొన్ని సందర్భాలలో వారి వ్యక్తిత్వం గాయపరచబడింది అయినా వారు దేవుని కోసం నిలబడి మాదిరిని చూపించారు. ఇలాంటి పెద్దలందిరిని బట్టి, వారి మాదిరిని మన ముందు ఉంచిన దేవునికి వందనస్తులం.

– చెరసాలలో ఉన్న ఇద్దరు వ్యక్తుల విషయంలో వారి మనస్సులలో ఉన్న విచారాన్ని తెలుసుకొని, సమస్యకు దేవుడే పరిష్కారం చూపుతాడని దేవుని మహిమ పరుస్తాడు.

– అయితే కలల భావం నెరవేర్చబడింది. యోసేపు పానదాయకుడితో తనను జ్ఞాపకం ఉంచుకోమని, నేను ఏ తప్పు చేయలేదు అని చెప్పడం మనం చూస్తాము. ఇలా మానవరీత్యా చెప్పడం తప్పు కాదు కాని కరుణించు, నాకోసం మాట్లాడు అని అతని మీద ఆధారపడినట్లుగా మనం చూస్తాము అయితే అతడు మర్చిపోయాడు.

– రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. రెండు

సంవత్సరాల తర్వాత ఎవరితో అయితే తన బాధను చెప్పాడో అతని ద్వారానే యోసేపును గూర్చిన సమాచారం ఫరోకి వెళ్ళింది. అప్పుడు అతడు ఫరో ముందుకు పిలువబడ్డాడు.

– దేవుని యొక్క ప్రణాళిక నెరవేర్పు కోసం ఒకదానితో ఒకటి సమకూడుతున్నట్లుగా అనిపిస్తుంది. ఎందుకంటే 17 సంవత్సరాల క్రితం యోసేపు కన్న కలల నెరవేర్పు జరుగబోతుంది.

– కలల భావం చెప్పడానికి పిలవబడ్డాడు కాని అది నా వలన కాదు దేవుడే చెపుతాడు క్షేమ సమచారాన్ని ఇస్తాడు అని చెప్పాడు. 'నేను కాదు దేవుడే' అని దేవుని యొక్క ఘనతను చాటి చెప్పాడు.

– ఆదికాండం 41:32వ వచనాన్ని ధ్యానించి దేవుడు నిర్ణయించిన దినాన మాత్రమే జరుగుతుంది కాని అతడు తన బాధను పానాదాయకుడికి చెప్పడం వలన రెండు సంవత్సరాలు ఆలస్యం కాలేదు. దేవుని ఆత్మగల మనుష్యునిగా రాజు, ప్రజలు గుర్తించారు. యోసేపుకు దేవుని ద్వారా ఉన్నత స్థానం ఇవ్వబడింది.

– దేవుని చేత నిర్ణయించబడిన కరువు ప్రతి ప్రాంతాన్ని తాకింది. అతని అన్నలు, తండ్రి నివాసం ఉండే ప్రదేశం లోకి కూడా వచ్చింది అంతేకాదు ధాన్యం ఐగుప్తులో ఉంది అనే సమాచారం కూడా యాకోబు, తన కుమారులకు చేరింది.

– ఇప్పుడు వారు ధాన్యం కొనడానికి వచ్చారు 42 అధ్యాయంలో సాగిలపడ్డారు అని వ్రాయబడింది. యోసేపు తాను కన్న కలలు నేరవేర్పు చూస్తాము. ఇక్కడ ఆసక్తికరమైన సంగతి ఏమిటంటే వారు (అన్నలు) మర్చిపోయారు యోసేపును గుర్తుపట్టలేదు కాని యోసేపు గుర్తు పట్టాడు.

– మీరు నా మీద అసూయపడ్డారు, ద్వేషించారు, కొట్టారు, గుంటలో పడవేశారు, అమ్మివేశారు. ఇదంతా దేవుని యొక్క ప్రణాళికలో భాగమే కారణం – కరువునుండి రక్షించడానికి ముందుగానే నన్ను ఇక్కడికి పంపించాడు అని యోసేపు అంటాడు.

– వారి మీద పగ తీర్చుకొనే అవకాశం వచ్చింది. పగకు బదులుగా ప్రేమ పొంగి వస్తుంది. కలల నెరవేర్పు సమయం వచ్చేసమయానికి యోసేపు పూర్తిగా క్షమాగుణం తన జీవితంలో అలపడింది.

– క్షమించడం అనేది బహిరంగంగా కనిపించేదే కాదు అంతరంగానికి సంబంధించినది కూడా.

– చాలాసార్లు మనం క్షమించమని బహిరంగంగా అడుగుతాము, రహస్యంగా కూడా అడుగుతాము, అది మన హృదయాంతరంగం నుండి వచ్చినదేనా అన్నదే ప్రశ్న.

– మనము ఒకవేళ ఎవరినైనా క్షమించవలసివస్తే యోసేపు వలె ఇది దేవుని వలన కల్గినది, ఆయన ప్రణాళికలో ఒక భాగమే అని చెప్పగలమా ?

– దేవుని కోసం యధార్ధంగా జీవించాలి అని అనుకునే ప్రతివ్యక్తి దేవుడు అనుమతించే ప్రతి పరిస్థితిని అంగీకరించాలి. ఈ నూతన సంవత్సరంలో ఈ రూపాంతరం మనకెంతో అవసరం.

– కల్లి సామ్యూల్ రాజు
బీజాపూర్, కర్ణాటక.



Special

# Come out with flying colors

## INTRODUCTION

The present Examination System is wholly concentrating to test the students completely in its scribed syllabus. The syllabus is entirely contextualized in a textbook for each subject.

### "SYLLABUS TEXTBOOK EXAMINATION"

The above pattern is applicable to the Conventional Courses. They may be S.S.C , Intermediate Under graduate and post graduate courses. If a student is well versed with his/her prescribed textbook, theoretically and practically, it is easy to garner more than 90% in the examination.

For 10th class or Intermediate, limiting oneself for the syllabus is not only necessary but sufficient to gain the certificate. But if a student wants to complete for future competitive examinations, he or she should go beyond the syllabus. Besides conventional syllabus, students must update themselves with the day to day updates in their syllabus which is useful for the professional entrance examinations like EAMCET and NEET.

For civil services and groups aspirants, General studies Update is necessary in addition to their Conventional Subjects.

## THE ROLE OF ELECTRONIC MEDIA AND INTERNET

To excel in both Conventional and Competitive exams, students should master the skill of using internet for audio visual learning resources. YouTube, PDF, Pod Casts, Slide Shows, Group Sharings are the platforms which can become boon for the students. A student shall be digitally literate to excel in his/her life.

## THE FORMULA TO SUCCEED IN EXAMINATION

### "SYLLABUS+UPDATES TEXTBOOKS AND OTHER RESOURCES EXAMINATIONS."

The present Competitive Exam's Scenario demands student's competency in the topics which are in the syllabus and out of the prescribed syllabus.

It is very important to develop analytical skills for getting good score; restricting oneself fast to record the information may spell disaster in one's career.

## PREPARING FOR EXAMS

1. It is always better to begin the preparation well in advance of the examinations.

2. Divide the subjects into two categories:

   a. Difficult
   b. Easy

3. Allot extra time for difficult subjects.

4. Early morning hours are suitable for the preparation of difficult subjects.

5. Always maintain a notebook for each subject to write down important points from all the topics of the subject. This notebook will become a reference/repeat notebook so that you can read the main points again and again in your free time.

6. Maintain strictly daily time table. Divide the 24 hours of time into the sections so that you can touch all the subjects in a day.

7. Follow the principle :

**"READ REVISE REPEAT"**

8. If we do not repeat what we read, we forget, we forget 80% within a week. So do not forget to repeat.

9. If a lengthy essay or lesson becomes difficult to be understood, break it into small sections, make sub headings and then prepare sub heading wise.

10. Keep mobile away when you are studying. It becomes a distraction to the flow of learning.

11. Have a water bottle by your side, sipping water 'now and then' makes the brain attentive.

12. When you sit for preparation, sit continuously atleast for one hour. Make it a habit to sit continuously for a long time.

13. To understand critical topics, make diagrams, mind charts, tree diagrams because pictures are remembered by brain easily.

14. Fear God and be prayerful, seek the divine help for understanding the topics. Pro 9:10, Js 1:5.

15. Have the clarity regarding your future goal; mention it in your daily prayers.

16. Eat light food-easy to digest as proper flow is needed for the brain to function properly.

**- Sis. K.K. Christiana Prakash,**
**Secunderabad Zone.**

# ప్రకృతి ప్రకటించింది



పచ్చని కొండల మధ్య పక్షుల కిలకిలలను చూచి
ఆనందంలో పరిగెడుతున్న మేఘాలు
వాటివైపే చూస్తూ తమలో తాము పరవశిస్తూ విచ్చుకున్న పుష్పాలు
ప్రకృతి అంతా పులకిస్తూ ఎంతో రమణీయంగా
తమ్మును అందంగా, ఆనందంగా చేసిన దేవుని స్తుతిస్తూ వున్న వేళ,
నాలో రేగిన అలజడి! నేడుండి రేపు వాడిపోవు పువ్వా !
నీకు నీ గురించిన చింత లేదా ? అని ప్రశ్నించాలనుకున్నా !,
అయితే దానికి ముందే అవి నాతో అన్న మాట,
నీ కొరకు ప్రాణం పెట్టిన ప్రభువు నీతో వుండగా నీకు ఎందుకు చింత ?
ప్రభువు నా పోషకుడని నేను ఆనందిస్తుంటే
ఆయన నీ రక్షకుడైయుండగా, నీకు దిగులేల ?
ఏది నీ రక్షణ ఆనందం ? ఆ ప్రభువు కొరకు ఏది నీ ప్రేమ ?
సర్వశక్తిమంతుడైన ప్రభువు నీ చెంతనుండ కలవరమేల ?
కదిలిరావేల ప్రభువు కొరకు
ప్రేమలేని ప్రయాస, క్షమించలేని మనస్సు
మాటలకే పరిమితమైన పరిచర్య, పట్టుదల లేని ప్రార్థన మాని,
ప్రభువు పక్షాన నిలబడవా ? ప్రభువు కొరకై పరుగిడవా ?
నశియించు విద్యార్థి లోకాన్ని, ప్రభువు చెంతకు నడిపించవా ?

**- సహోదరి సుష్మా ప్రభాకర్,**
**స్టాఫ్, మెదక్.**

# సిద్ధిపేట ఇ.యు. చరిత్ర

1984 సంవత్సరంలో బ్ర. ఎ.యస్. ఐజక్ గారు సిద్ధిపేటకు వెళ్ళి సియస్ఐ సంఘం ద్వారా యుఇయస్ఐ పరిచర్యను ప్రారంభించారు. బ్ర. విజయరాజు గారి చొరవతో పరిచర్య ఆరంభమై కొన్నేళ్ళు కొనసాగింది. కొంతమంది ప్రభువునకు తమ హృదయాలను ఇచ్చి ఆయన కొరకు జీవించారు. ఆయా సంవత్సరాలలో చాలా మంది గ్రాడ్యుయేట్స్ సిద్ధిపేట పరిచర్య నిమిత్తము భారంతో ప్రార్థించారు. 2001 సం॥లో బ్ర. విజయ్ స్వరూప్ సింగ్ సిద్ధిపేట పరిచర్య విషయంలో కృషి చేశారు. దేవుని కృపను బట్టి 2007 సం॥లో బ్ర. అప్పారావు గ్రాడ్యుయేట్ గా ఉన్న సమయంలో పాస్టర్ ప్రకాష్ గారి చర్చిలో మెదక్ ఇంజినీరింగ్ కాలేజి (కొండపాక) స్టూడెంట్స్ సాగర్, గోపి, లక్ష్మణ్ పరిచయం కావడం జరిగింది. ఈ ముగ్గురు విద్యార్థులు మరియు బ్ర. వెంకట ముని (ప్రస్తుత యుఇఎస్ఐ స్టాఫ్) శంకరపల్లి ఇ-క్యాంపులో రక్షింపబడ్డారు. వీరి ద్వారా వారి కాలేజీలో రెగ్యులర్‌గా బైబిల్ స్టడీస్ కొనసాగించబడ్డాయి. అదే సంవత్సరం గ్రాడ్యుయేట్స్ బ్ర. బాబూరావు, బ్ర. లక్ష్మణ్ రావు ఫ్యామిలీ పరిచయం అయ్యారు.

2008 సం॥లో డిగ్రీ స్టూడెంట్స్ బ్ర. సుధీర్, బ్ర. యాదగిరి పరిచయం అయ్యారు. స్టాఫ్ బ్ర. బ్రహ్మయ్య చొరవతో ఓపెన్ హోమ్‌గా ఉన్న బ్ర. లక్ష్మణ్‌రావు గారి ఇంట్లో ప్రతివారం బైబిల్ స్టడీస్ జరిగేవి. 2008 సంవత్సరంలో మొదటిసారిగా ఇయు కమిటి ఏర్పడిన విధానాన్ని బట్టి దేవునికి వందనాలు. అప్పటి నుండి 2013 వరకు పరిచర్య కొండపాక మెదక్ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగింది. ఆ తరువాత సీనియర్ స్టూడెంట్స్ కొరత వల్ల కొండపాకలో పరిచర్య నిలిచిపోయింది. మరియు సిద్ధిపేట స్థానికంగా కూడ పరిచర్య నిలిచిపోయింది. 2015లో స్టాఫ్ బ్ర. ఓబులేసు మరియు బ్ర. సునీల్ సుభాస్కర్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లాలోని సింగిల్ గ్రాడ్యుయేట్స్‌తో మెదక్ పయనీరింగ్ సెల్‌ను జూన్ 23, 2015న ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పయనీరింగ్ సెల్ గ్రాడ్యుయేట్స్ మరియు స్టాఫ్ కలిసి సిద్ధిపేటలో 'అడుగుపెట్టి అడుగు' అను నినాదంతో ప్రభువును ప్రార్థిస్తూ పనిచేయడం వలన 2016లో కొంతమంది డిగ్రీ స్టూడెంట్స్ గజ్వేల్ లో ఇ-క్యాంప్‌కు హాజరు అయినారు. బైబిల్ స్టడీస్ ప్రారంభించినప్పటికీ స్థానికంగా గ్రాడ్యుయేట్స్ కొరత వలన పరిచర్యకు కొంత అంతరాయం కలిగింది.

2018లో బ్ర. ప్రభాకర్ మెదక్ స్టాఫ్‌గా రావడంతో సిద్ధిపేటలో బ్ర. నాగరాజ్ చొరవతో స్టూడెంట్స్ హాస్టల్స్ మరియు కాలేజెస్‌కు వెళ్ళి ప్రార్థించడంతో పాటు డిగ్రీ హాస్టల్ స్టూడెంట్స్‌కు బైబిల్ స్టడీస్ తీసుకోవడం జరిగింది.

2018 డిసెంబర్‌లో బ్ర. సుధాకర్ గ్రాడ్యుయేట్ హెల్పర్‌గా సిద్ధిపేట వెళ్ళడం జరిగింది. బ్ర. నాగరాజ్ సింగిల్ గ్రాడ్యుయేట్ చొరవతో రెండు క్రిస్మస్ ప్రోగ్రామ్స్ సిద్ధిపేటలో చేయడం జరిగింది. కొంతమంది చర్చి గ్రాడ్యుయేట్స్ పరిచయంతో మరియు గ్రాడ్యుయేట్ డా. శ్రీవాణి, మెడికల్ కాలేజి డాక్టర్ పరిచయం కావడం తో 08.01.2019న ఇజిఎఫ్ సిద్ధిపేటలో ప్రారంభించబడింది. రాబోయే రోజుల్లో సిద్ధిపేటలో దర్శనంతో కూడిన ఇయు మరియు ఇజిఎఫ్ గ్రూప్స్ తో పరిచర్య స్థిరంగా కొనసాగాలని ప్రార్థించగలరు.

– సహో. ప్రభాకర్, మెదక్ స్టాఫ్

– సహో. సుధాకర్, గ్రాడ్యుయేట్ హెల్పర్, సిద్ధిపేట

## STATE STUDENTS CONFERENCE 2019

Praise God for the wonderful Grace of our Lord Jesus Christ on our historical State Students Conference 2019.

-> The conference was held from 8th Feb (6pm) to 10th Feb (2pm) at UESI TS study center, Jinnaram.

-> Our faithful God enabled us to close the conference with surplus. And God met all the needs of the conference.

-> Total delegates attended : 339

Students : 302; Graduates : 23; Staff : 14

-> All sessions were led excellently in the presence of the Holy Spirit God.

Expositions : Bro.Sudhir Kumar

Devotions : Bro.Rajanikanth

Current scenario & Future UESI TS : Bro.John Sukumar

Trends in friends : Bro.John Christopher

Aspire to Inspire : Bro.Kodandaram

Regards,

State Students Cell





# విశ్వాసమైనా, విద్య అయినా....
# ఫలాలే ముఖ్యం

✶ విశ్వాసమైనా, విద్య అయినా ఫలితాలే తేలుస్తాయి, మన Life Style ఏమిటో అని. సాహసం చేయనిదే విజయం దక్కదని తెలిసినా పలుమార్లు సహజంగానే ఉంటాము. అసహజంగా, వ్యత్యాసం (Difference) చూపాల్సిన విశ్వాస విద్యార్థి అందరిలాగా, కొన్ని సార్లు కొందరిలాగా వ్యవహరిస్తాడు. మనుష్యులు మీ సత్క్రియలను చూచి దేవుని మహిమ పరుచునట్లు వారి ఎదుట మీ వెలుగు (ఫలితాలను) ప్రకాశింపనియ్యుడి. (మత్తయి 5:16) అన్న ప్రభువు మాటను ఛాలెంజ్‌గా తీసుకోలేవా ? అసాధారణ ప్రతిభను నీ చదువులో, నీ విశ్వాసంలో చూపి walking Gospel గా సువార్తను అందించలేవా !

✶ మనిషికి జ్ఞానం ఇచ్చినది నేను కాదా ? అనే ప్రభువు మాటల్ని నీవు నమ్మడం లేదా ? నమ్మితే ఓ విద్యార్థీ! జ్ఞానం లేదని, తక్కువ ఉందని, విజయం పొందలేనేమో అని ఎందుకు నీరుగారుతున్నావు ? జ్ఞానం కొదువగా ఉంటే విశ్వాసంతో అడిగితే ఇస్తాను అన్న యేసయ్య మాటలు నీకు ఊత (ప్రోత్సాహం) నియ్యుట లేదా ? విద్య లేని పామరులు విశ్వాసంతో విజయం సాధించలేదా ? భూమిని సహవిశ్వాసుల (సహవాసం)తో తలక్రిందులు చేయలేదా ? ప్రభువుకు మహిమ తేలేదా ?

✶ ప్రియ విద్యార్థీ! ప్రభువు మీద ఆధారపడితే అపజయం నీదరికి రాదనే సత్యాన్ని విశ్వాసవీరులు (హెబ్రీ 11:5-40) నిరూపించి సాక్షులుగా నిలువలేదా ? పౌలులా క్రీస్తును పోలి ఆయనపై ఆధారపడితే ఆటంకాలు, శోధనలు ఎన్ని వచ్చినా, ప్రభువు కోసం తెగింపు ఉంటే అపజయాన్ని (సాతాన్ని) నీ పాదాల క్రింద చితక త్రొక్కగలవనే (రోమా 16:20) సత్యం నిన్ను పురికొల్పుట లేదా ? నీ సాక్ష్యానికి, విశ్వాసానికి, చదువుకి అడ్డువచ్చే వాటిని నరికివేయాలి, పెరికి వేయాలి (మత్తయి 5:27-29) అన్న కసి నీ మనస్సులో మంట లేపుట లేదా ? బుద్ధి జ్ఞానముల సర్వ సంపదలు ఆయన యందే గుప్తములైయున్నవి (కొలస్సీ 2:3) అని మరువక ప్రభువు సన్నిధిలో నుండి జ్ఞానం కావల సినంత తోడుకోవడానికి నీకు అడ్డువచ్చేది ఏమిటి ?

✶ పరిచర్యలో చురుకుగా పాల్గొంటున్నావని, Studies & Ministry Balance చేసుకోలేక చదువులో మంచి ఫలితాలు రాలేదని రాజీపడుతున్నావా ? ఇలాంటి కుంటి సాకుల ద్వారా ప్రభువును, ఇతరుల ను తృప్తి పరచగలవా? నీ విజయం ప్రభువుకు మహిమ అని, నీ అపజయం ప్రభువుకు అవమానం అని గ్రహించలేవా ?

✶ ప్రాణం పెట్టి రక్షించి, నడిపిస్తు ప్రేషితాజ్ఞను (Act 1:8) ఇచ్చిన దేవునికి లోబడలేవా ? ఇంట గెల వకుండా రచ్చ గెలవగలవా ? కొంచం (చదువు)లో నమ్మకంగా లేనప్పుడు, ప్రభువు నిన్ను నమ్మి అధికమైనది అప్పగించగలడా? (లూకా 16:10)

Dear students get ready to defeat all the satanic forces with the resurrection power of our Lord. It is God's will for you to be victorious in your faith and in your studies. Strive hard to bring glory to our Lord by your best results in studies.

Take time and make time, the Lord will fight for you.

ప్రియ విద్యార్థీ లెమ్ము తేజరిల్లుము...
ప్రభువు చేతిలో చేయి వేసి,
అడుగులో అడుగు వేసి, ముందుకు దూకు
విజయం నీదే......

– సహో. ఏ. రక్షణ్, కొత్తగూడెం



# ఫిబ్రవరి ప్రార్థనాంశాలు

"…. ఆయన నీ మొఱ్ఱ విని నిశ్చయముగా నిన్ను కరుణించును, ఆయన నీ మాట వినగానే నీకు ఉత్తరమిచ్చును." – యెషయా 30:19

**ఈస్ట్ తెలంగాణ**

రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ పి. రామకృష్ణ
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
ఖమ్మం – సహో॥ దయాకర్
వరంగల్ – సహో॥ అనీల్
స్టాఫ్ – సహో॥ రాజేష్ దాసరి
స్టాఫ్ కోఆర్డినేటర్ – సహో॥ ఎల్. శ్రీధర్

**వరంగల్ :**

బ్రదర్ అనిల్ కు వచ్చిన జాబ్, బ్రదర్ శ్యాంకుటుంబానికి దేవుడు అనుగ్రహించిన నూతన గృహం, బ్రదర్ జోకు విజయవంతంగా జరిగిన ఆపరేషన్, జరిగిన అన్ని క్రిస్మస్ ప్రోగ్రామ్స్ బట్టి స్తుతించండి.

తండ్రి గారిని కోల్పోయిన బ్రదర్ వేణు కుటుంబ ఆదరణ కొరకు, గవర్నమెంట్ స్కీం ద్వారా బ్రదర్ వినోద్ నూతన గృహాన్ని పొందుకొనుటకు, విద్యార్థులందరూ అర్థవంతంగా క్వయిట్ టైం కలిగి ఉండునట్లు, కంటి ఇన్ఫెక్షన్ తో బాధపడుచున్న బ్రదర్ అశోక్ కొరకు, అల్సర్ తో బాధపడుతున్న బ్రదర్ రజనీకాంత్ కొరకు, బ్రదర్ జోయల్ కెరీర్ లో దేవుని నడిపింపు కొరకు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ ఫాలోఅప్ నిమిత్తం ప్రార్థించండి.

**కొత్తగూడెం :**

స్ప్రికాన్ కు అటెండ్ అయిన గ్రాడ్యుయేట్లు మరియు స్టూడెంట్స్ బట్టి, క్రమంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్, ఇజిఎఫ్ బట్టి స్తుతించండి.

సెమి క్రిస్మస్ కు అటెండ్అయిన విద్యార్థుల ఫాలోఅప్ కొరకు, బైబిల్ స్టడీస్ అర్థవంతంగా కొనసాగునట్లు, గర్ల్స్ బైబిల్ స్టడీస్ కొరకు, అన్ని కాలేజీలను రీచ్ అగునట్లు మరియు దేవుని కృపకై ప్రార్థించండి.

**ఎన్ఐటి, వరంగల్ :**

జరిగిన స్ప్రికాన్ బట్టి స్తుతించండి.

ఎన్ఐటి, వరంగల్ లో చదువుతున్న 5,600 మంది విద్యార్థుల కొరకు, వారి నుండి గొప్ప క్రైస్తవ నాయకులను దేవుడు లేపునట్లు, విద్యార్థి దర్శనం కలిగిన వ్యక్తుల కొరకు, ఇప్పుడు వున్న 15 మంది ఇయు విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**ఖమ్మం:**

బ్రదర్ డి.సురేష్ జె.ఎల్.ఎం. పోస్ట్ కు షార్ట్ లిస్టు అగుటను బట్టి మరియు అతని సతీమణి సిస్టర్ ఉమా రాణి కి వచ్చిన పంచాయత్ సెక్రటరీ పోస్ట్ నిమిత్తం స్తుతించండి.

ఫిబ్రవరి 14,17 లలో జరిగే గురుకుల్ ఉద్యోగాల భర్తీలో సిస్టర్ ఉమారాణి డిఎల్ గా చేరాలని ఆశపడుచుండగా అందునిమిత్తం మరియు బ్రదర్ సురేశ్ సర్టిఫికేట్ వెరిఫికేషన్ నిమిత్తం, ఖమ్మం లోని ఇయు విద్యార్థులు మరియు గ్రాడ్యుయేట్లు, పరిచర్య కొరకు ప్రార్థించండి.

**సారపాక :**

జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్ బట్టి స్తుతించండి.

క్రిస్మస్ ప్రోగ్రామ్స్ ఫాలోఅప్, బ్రదర్ ప్రసాద్ తల్లిగారి ఆరోగ్యం నిమిత్తం, ఇబియస్ రీస్టార్ట్

అగునట్లు, గ్రాడ్యుయేట్ల మధ్య మంచి సహవాసం కొరకు ప్రార్థించండి.

**సత్తుపల్లి :**

గడిచిన సంవత్సరం జరిగిన పరిచర్యలో దేవుని నడిపింపు కొరకు కొనసాగుతున్న ఇజియఫ్ బట్టి స్తుతించండి.

ఇబియస్ స్టార్ట్ చేయుటకు, గ్రాడ్యుయేట్లు అర్థవంతంగా ఇన్వెస్ట్ చేయునట్లు, బ్రదర్ నరసింహ వివాహం, బ్రదర్స్ రాజా, వంశి, పవన్, అనిల్, రవి, ధనుష్ సిస్టర్ రమ్య జాబ్ మరియు వివాహం కొరకు, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ పరిచర్యలో ఇన్వాల్వ్ అగునట్లు ప్రార్థించండి.

**మణుగూరు :**

జరిగిన మినీ డిటి.క్యాంప్ బట్టి స్తుతించండి

స్పైకాన్ కు అటెండ్ అయిన మెంబర్స్ 10 మంది విద్యార్థుల కొరకు, వారు తీసుకున్న తీర్మానాల ప్రకారం జీవించుటకు, వారి స్టడీస్ మరియు కాలేజీలో సాక్ష్యం కొరకు, దర్శనం కలిగి పరిచర్యలో పాలుపొందునట్లు, లోకల్ గా గ్రాడ్యుయేట్ ఫ్యామిలీ కొరకు ప్రార్థించండి

**కారేపల్లి :**

జరిగిన సెమి క్రిస్మస్‌లో, సీనియర్ స్టూడెంట్స్ తీసుకున్న చొరవ కొరకు, ముగ్గురు విద్యార్థులు స్పైకాన్ అటెండ్ అగుటను బట్టి స్తుతించండి.

గ్రాడ్యుయేట్ ఫ్యామిలీ కొరకు, స్టూడెంట్స్ రాము, గణేష్ వినయ్ ల స్టడీస్ మరియు కాలేజీలో సాక్ష్యం, ఇబియస్ బైబిల్ స్టడీ స్టార్ట్ అగునట్లు ప్రార్థించండి.

**మహబూబాబాద్ :**

ఇద్దరు గర్ల్ స్టూడెంట్స్ మరియు ఇద్దరు సింగిల్ గ్రాడ్యుయేట్లు స్పైకాన్ అటెండ్ అయినందులకు, సిస్టర్ సంపూర్ణ జీ - మెయన్స్ ఎగ్జాం లో 87% సాధించుటను బట్టి స్తుతించండి.

బ్రదర్ నాగార్జున, బ్రదర్ రాము మరియు బ్రదర్ అభిషేక్ ల వివాహం దేవుని చిత్త ప్రకారం జరుగునట్లు, సిస్టర్ మౌనిక ఆర్.ఆర్.బి. పరీక్ష ఫలితాల కొరకు, విద్యార్థులు పరిచర్యలో పాలుపొందునట్లు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ జీవరత్నం
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
ఆదిలాబాద్ – సహో॥ లూథర్ కింగ్
కరీంనగర్ – సహో॥ శ్రీనివాస రావు
స్టాఫ్ – సహో॥, ఎస్. మోహన్, కరీంనగర్
సహో॥ బి. చంద్రం, ఆదిలాబాద్

**ఆసిఫాబాద్ :**

జరుగుచున్న బిలీవర్స్ బైబిల్ స్టడి, విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల నిమిత్తం ప్రార్థించండి.

**భైంసా :**

బైబిల్ స్టడీ ప్రారంభించుటకు న్యూ కాంటాక్ట్స్ కొరకు ప్రార్థించండి.

**హుజూరాబాద్ :**

కొనసాగుతున్న పరిచర్య గురించి స్తుతించండి.

ఓపెన్ హోమ్, న్యూ కాంటాక్ట్స్ కొరకు, ఇబియస్ మరియు బిబియస్ క్రమంగా కొనసాగునట్లు, యుఇఎస్ఐ కాంట్రిబ్యూషన్ క్రమంగా పంపునట్లు ప్రార్థించండి.

**గోదావరి ఖని, జె.ఎన్.టి.యు, మంథని :**

స్పైకాన్ కు అటెండ్ అయిన మెంబర్స్ బట్టి, క్రమంగా మరియు అర్థవంతంగా జరుగుచున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

ఎంపిసిల కొరకు, స్టూడెంట్స్ రిజల్ట్స్ కొరకు, హాస్టల్ స్టూడెంట్స్ కు దగ్గరగా బైబిల్ స్టడీ వెన్యు కొరకు, గ్రాడ్యుయేట్ చిల్డ్రన్ స్టడీస్ కొరకు, ఇయు మరియు ఇజియఫ్ కమిటీలు సమర్థవంతంగా పనిచేయునట్లు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ సునీల్ సుభాస్కర్
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
నిజామాబాద్ – సహో॥ జి. మహారాజ్
మెదక్ – సహో॥ నరేందర్
స్టాఫ్ – సహో॥ కె. రవి కుమార్, కామారెడ్డి
సహో॥ సి.హెచ్. ప్రభాకర్, సంగారెడ్డి

**కామారెడ్డి :**

జరిగిన ఫ్యామిలీ రిట్రీట్, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ స్టూడెంట్ ఎగ్జామ్స్ బట్టి స్తుతించండి.

విద్యార్థులు స్టడీస్ మరియు మినిస్ట్రీ బాలెన్స్ చేయునట్లు, స్టూడెంట్స్ రిజల్ట్స్ కొరకు, బ్రదర్ రవికుమార్ కుటుంబం యొక్క ఆరోగ్యం, ప్రయాణాలు,పరిచర్య కొరకు, బికనూర్ మరియు ఉప్పలవాయి విద్యార్థుల ఎగ్జామ్స్ మరియు మినిస్ట్రీ కొరకు ప్రార్థించండి.

**జహీరాబాద్ :**

గత సంవత్సర పరిచర్యలో దేవుని నడిపింపు, జరిగిన 5 క్రిస్మస్ ప్రోగ్రామ్స్, స్పైకాన్ కు అటెండ్ అయిన

మెంబర్స్ బట్టి స్తుతించండి.

సెమి క్రిస్మస్ లో అంగీకరించిన 50 మంది విద్యార్థులు 47 మంది విద్యార్థినుల ఫాలో అప్ కొరకు, జేఎల్ మరియు డిఎల్ పరీక్షలు రాయుచున్న గ్రాడ్యుయేట్ల కొరకు, బైబిల్ స్టడీస్ క్రమంగా కొనసాగునట్లు, స్థానిక విద్యార్థుల కొరకు, రంజోల్ లో జరుగుచున్న బైబిల్ స్టడీస్ కొరకు, బ్రదర్ ఇమ్మన్న కుటుంబం కొరకు, స్టాఫ్ కుటుంబం మరియు వారి పరిచర్య నిమిత్తం ప్రార్థించండి.

**నిజామాబాద్ :**

జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, బ్రదర్ సుందర్ రాజ్ పదవీ విరమణను బట్టి స్తుతించండి.

ఫాలో అప్ ప్రోగ్రామ్స్, ఇయు విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, క్రమమైన ఎం.పి.సి.లు మరియు ఇజిఎఫ్, ఫలవంతమైన బైబిల్ స్టడీస్, బ్రదర్ భరత్ వివాహం, సిస్టర్ లారా ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**నిజమాబాద్ జోన్2:**

విద్యార్థుల చదువుల కోసం, పరిచర్య కోసం ,అందరి ఆరోగ్యం కోసం ప్రార్థించండి.

**సిద్ధిపేట :**

స్థానికంగా ప్రారంభమైన ఇజిఎఫ్, బ్రదర్ నాగరాజు స్ప్రైకాన్ కు అటెండ్ అగుటను బట్టి స్తుతించండి.

బాయ్స్ కు బైబిల్ స్టడీ తిరిగి ప్రారంభించుటకు, గర్ల్స్ బైబిల్ స్టడీ ప్రారంభమగుటకు, ఇజిఎఫ్ కొనసాగుటకు, బ్రదర్ నాగరాజు వివాహం నిమిత్తం ప్రార్థించండి.

**గజ్వేల్ :**

స్టూడెంట్ ఫాలోఅప్ మరియు బైబిల్ స్టడీ స్టార్ట్ అగునట్లు, ఇజిఎఫ్ రిస్టార్ట్ అగునట్లు, స్టూడెంట్ చొరవ కొరకు, బ్రదర్ అమరేందర్ పరిచర్యలో ఇన్వాల్వ్ అగునట్లు మరియు అతని తల్లి గారి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**మెదక్ :**

బ్రదర్ సైదా వివాహం బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగుట, బ్రదర్ వెంకట రత్నం ఆరోగ్యం, స్థానిక విద్యార్థుల కొరకు ప్రార్థించండి.

**ట్రిపుల్ ఐటీ, బాసర :**

స్ప్రైకాన్ కు అటెండ్ అయిన 17 మంది విద్యార్థులు మరియు ముగ్గురు అవుట్ గోయింగ్ విద్యార్థులను బట్టి స్తుతించండి.

ఫిట్స్ తో బాధపడుతున్న బ్రదర్ రామారావు కొరకు, తీసుకొనుచున్న ట్రీట్మెంట్ కొరకు, మందుల ప్రభావముతో కొంచెం మెమొరీ లాస్ అగుటను బట్టి స్టడీస్ మరియు హెల్త్ బాలెన్స్ చేసుకొనునట్లు ప్రార్థించండి. దేవుని సన్నిధి మరియు పరిచర్యలో నడిపింపు కొరకై ప్రార్థించండి.

**పఠాన్ చెఱువు:**

స్ప్రైకాన్ అటెండ్ అయిన డెలిగేట్స్ మరియు నూతనంగా కొనుగోలు చేసిన ప్రొజెక్టర్ బట్టి స్తుతించండి.

ఫిబ్రవరి లో జరుగు మిషన్స్ రిట్రీట్ కొరకు, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, బ్రదర్ రవి మరియు బ్రదర్ తుకారం పి.జి. ఎంట్రెన్స్ కొరకు, తమ తల్లిని కోల్పోయిన బ్రదర్ రమణ కుటుంబ ఆదరణ కొరకు, స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల మరియు స్టడీస్, బ్రదర్ రాజు వివాహం, సమర్థవంతమైన ఎంపిసి ల కొరకు ప్రార్థించండి.

## సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో ఆర్డినేటర్ –
సహో॥ బి. ఎస్. శ్రీనివాస రావు
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్
హైదరాబాద్ – సహో॥ వై. సత్యవేలు
రంగారెడ్డి – సహో॥ శ్రీకాంత్
స్టాఫ్ – సహో॥ కె. గాబ్రియేల్, హైదరాబాద్
సహో॥ జి. సందీప్, రంగారెడ్డి
స్టాఫ్ కోఆర్డినేటర్ సహో॥ నాగరాజు, వికారాబాద్
స్టాఫ్ కోఆర్డినేటర్ సహోదరి. ఎలిజబెత్‌సొలోమోన్
గ్రాడ్యుయేట్ హెల్పర్–సహోదరి స్వప్న, హైదరాబాద్
గ్రాడ్యుయేట్ హెల్పర్–సహో॥ కృపారావు, రంగారెడ్డి
స్టాఫ్ కో–ఆర్డినేటర్ – సహో. రాజ్ కుమార్, హైదరాబాద్
గ్రాడ్యుయేట్ హెల్పర్–సహోదరి శ్రీకాంతి, హైదరాబాద్

**కోఠి జోన్ :**

జరిగిన క్రిస్మస్ ప్రోగ్రాం లో 150 మంది అటెండ్ కాగా 29 మంది ప్రభువును అంగీకరించుటను బట్టి, 5 గురు ఫాలో అప్ కు అటెండ్ అయినందుకు, విద్యార్థినులందరూ ఎగ్జామ్స్ మంచిగా రాసినందులకు, అరోరాడిగ్రీ కాలేజీలో కాంటాక్ట్స్ కొరకు, స్ప్రైకాన్ అటెండ్ అయిన మెంబర్స్ మరియు సింగింగ్ టీం లో పాల్గొనిన వారిని బట్టి దేవుని స్తుతించండి.

ఎఎల్ పి ఎగ్జాం రాస్తున్న బ్రదర్ సునీల్, బ్రదర్ సామ్యేల్, బ్రదర్ కెనన్యల కొరకు, బ్రదర్ కిరణ్ ఎఇఇ ఎగ్జాం కొరకు, సిస్టర్ అమల ఆరోగ్యం మరియు సిస్టర్ షైనీ తల్లి గారి ఆరోగ్యం కొరకు, గ్రాడ్యుయేట్లు ఎం.పి.సి సెల్స్ విషయంలో చొరవ తీసుకొనునట్లు, బ్రదర్ శ్యాంప్రసాద్ యుఎస్ ప్రయాణం కొరకు ప్రార్థించండి.

**ఎల్బీనగర్ :**

రెండు సెమి క్రిస్మస్ ప్రోగ్రామ్స్ లో అటెండ్

అయిన 200 మంది విద్యార్థులు, జరుగుచున్న ఎం.పి. సి.లను బట్టి స్తుతించండి.

క్రిస్మస్ ఫాలో అప్, అర్థవంతమైన బైబిల్ స్టడీస్, సీనియర్ విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, పరీక్షల ఫలితాలు, అప్‌కమింగ్ ప్రోగ్రామ్స్ కొరకు ప్రార్థించండి.

**ఘట్‌కేసర్ :**

ఇ డబ్ల్యుఎస్ కాలనీలో నూతనంగా ప్రారంభమైన బైబిల్ స్టడీ, 4 ప్రదేశాలలో జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, ఎల్సీడి ప్రొజెక్టర్ కొనుగోలును బట్టి స్తుతించండి.

విద్యార్థుల పరీక్షలు మరియు ఫలితాలు, ఎస్సీ హాస్టల్ లో బైబిల్ స్టడీస్, ఇడబ్ల్యుఎస్ కాలనీ మరియు నారపల్లి లో జరుగుచున్న బైబిల్ స్టడీస్ మరియు గర్ల్స్ మినిస్ట్రీ బలపడుటకు ప్రార్థించండి.

**రామంతాపూర్ :**

స్ప్రైకాన్ అటెండ్ అయిన నలుగురు విద్యార్థులు మరియు నాలుగు గ్రాడ్యుయేట్ కుటుంబాలను బట్టి స్తుతించండి.

బ్రదర్ తేజ త్వరగా కోలుకొనునట్లు స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, స్టడీస్, ఎగ్జామ్స్ కొరకు, సిస్టర్ మాధవి సుఖప్రసవం కొరకు, సిస్టర్ లిడియా ఇంటర్ సెకండ్ ఇయర్ ఎగ్జామ్స్, బ్రదర్ ఫ్రాన్సిస్ ఫస్ట్ ఇయర్ డిగ్రీ ఎగ్జామ్స్ కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇఎల్ :**

స్ప్రైకాన్ కి అటెండ్ అయిన మెంబర్స్‌ను బట్టి, అందరి వ్యక్తిగత జీవితాలలో మరియు పరిచర్యలో దేవుని కృప మరియు చేసిన కార్యాలను బట్టి స్తుతించండి.

వాతావరణ మార్పు వలన అనారోగ్యంతో బాధపడుచున్న వారి కొరకు, స్ప్రైకాన్ లో తీసుకున్న నిర్ణయాల ప్రకారం అందరు నడచుకొనునట్లు, క్రమమైన మరియు అర్థవంతమైన బైబిల్ స్టడీస్ కొరకు, న్యూ ఎంఐజీ మరియు అమీన్‌పూర్ బైబిల్ స్టడీస్ కొరకు, బీరంగూడ లో బాయ్స్ కొరకు బైబిల్ స్టడీ ప్రారంభం కొరకు ప్రార్థించండి.

**హయత్ నగర్ :**

స్ప్రైకాన్ సర్‌ప్లస్ తో ముగిసినందులకు, అటెండ్ అయిన చిన్న పిల్లలందరి ఆరోగ్యం బట్టి స్తుతించండి.

సిస్టర్ స్నేహకు దేవుడు అనుగ్రహించిన బాబును బట్టి, సిస్టర్ సంధ్య గవర్నమెంట్ జాబ్ కొరకు, సిస్టర్ అఖిల జాబ్ కొరకు, మెట్టు గర్ల్స్ హాస్టల్ లో మరియు హయత్ నగర్ ఎస్సి గర్ల్స్ హాస్టల్ లో బైబిల్ స్టడీస్ కొరకు, సిస్టర్ చిన్నారి గవర్నమెంట్ జాబ్ కొరకు, సిస్టర్ రత్న గేట్ ఎగ్జాం కొరకు మరియు తన అన్న కుమారుడు రాము రక్షణ కొరకు, సిస్టర్ శ్యామల సుఖప్రసవం నిమిత్తం ప్రార్థించండి.

**హెచ్.సి.యు :**

స్టూడెంట్స్ కి వచ్చిన మంచి ఫలితాలు, బ్రదర్ బోయజ్ జే.ఆర్.ఎఫ్. క్లియర్ చేసినందులకు, బ్రదర్ ఈశ్వర్ వివాహంలో దేవుని నడిపింపు ను బట్టి, బ్రదర్ మనోజ్ కాంత్ మరియు సిస్టర్ సంగీత లకు దేవుడు అనుగ్రహించిన కుమార్తె ను బట్టి, 1:3 మరియు గర్ల్స్ మినిస్ట్రీల కొరకై స్తుతించండి.

బైబిల్ స్టడీస్, అవుట్ రీచ్ సెంటర్లు, స్టూడెంట్ ఇన్వాల్మెంట్ కొరకు ప్రార్థించండి.

**విద్యానగర్ :**

గడచిన సంవత్సరంలో దేవుని కాపుదల కొరకు, 350 మంది స్టూడెంట్స్ కు సువార్త ప్రకటించుటను బట్టి, క్రమంగా జరుగుచున్న బిబియస్, ఇబియస్, ఇజిఎఫ్ లను బట్టి స్తుతించండి.

జనవరి 26 న సిస్టర్ శారద వివాహాన్ని బట్టి, సిస్టర్ షీబ ఆరోగ్యం కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ల వివాహం మరియు సెటిల్మెంట్ కొరకు ప్రార్థించండి.

**సనత్ నగర్ :**

జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్ మరియు స్ప్రైకాన్ బట్టి స్తుతించండి.

విద్యార్థులు క్వయిట్ టైం కలిగి ఉండునట్లు, దర్శనం కలిగి పనిచేయునట్లు, ఇయర్ ప్లాన్ ఇంప్లిమెంట్ చేయునట్లు, ప్రేయర్ వాక్స్ క్రమంగా జరుగునట్లు, నేచర్ క్యూర్ హాస్పటల్ లో బైబిల్ స్టడీస్ కొరకు, ఐటిఐ కాలేజీ కాంటాక్ట్స్ కొరకు, గ్రాడ్యుయేట్ కుటుంబాల కొరకు, సనత్ నగర్ చుట్టుప్రక్కల వున్న కాలేజీలను రీచ్ అగునట్లు, బ్రదర్ రామకృష్ణ, బ్రదర్ అశోక్, బ్రదర్ మధు జాబ్ కొరకు, జరగనున్న వాలెడిక్టరీ కొరకు ప్రార్థించండి.

**సైదాబాద్ :**

మెంబర్స్ అందరి ఆరోగ్యం, నాదర్ గుల్ నందు బ్రదర్ చిట్టిబాబు గృహనిర్మాణం కొరకు, బ్రదర్ రవి ప్రసాద్ ఎంటెక్ రిజల్ట్ కొరకు, ఎంపిసి, బైబిల్ స్టడీస్ క్రమంగా జరుగునట్లు, బ్రదర్ రవిప్రసాద్ పిల్లలు జెస్సి, జాయసీ ఆరోగ్యం బట్టి, అవుట్ గోయింగ్ స్టూడెంట్స్ బ్రదర్ సునీల్, బ్రదర్ మోసెస్ కెరీర్ నిమిత్తం ప్రార్థించండి.

**దిల్‌షుక్‌నగర్ :**

జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, స్ప్రైకాన్, యాన్యువల్ థాంక్స్ గివింగ్ ప్రోగ్రాం బట్టి స్తుతించండి.

స్టూడెంట్ ఫాలో అప్, క్రమమైన ఎంపిసి లు, స్టాఫ్ కోఆర్డినేటర్ బ్రదర్ రాజకుమార్ పరిచర్య కొరకు,

బ్రదర్ లక్ష్మణ్ సువార్త పరిచర్య ధైర్యంగా చేయునట్లు, బ్రదర్ సత్యపాల్ గేట్ ఎగ్జాం, బ్రదర్ అజయ్ ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ రమేశ్ కుటుంబ రక్షణ, బ్రదర్ నరేశ్ జీవితంలో దేవుని నడిపింపు, బ్రదర్ జాకబ్ కుటుంబం, బ్రదర్ రాజశేఖర్ కుటుంబం కొరకు, బ్రదర్ ధనరాజ్ కుటుంబ రక్షణ, బ్రదర్ రత్న తేజ, సిస్టర్ ఉమ, బ్రదర్ జాన్ ఆత్మీయ ఎదుగుదల, బ్రదర్ కృపాసాగర్ జాబ్ మరియు సెటిల్మెంట్, గర్ల్స్ మినిస్ట్రీ నిమిత్తం ప్రార్థించండి.

**సైనికపురి :**

విజయవంతంగా జరిగిన స్ప్రికాన్, క్రమంగా జరుగుతున్న బైబిల్ స్టడీస్ బట్టి స్తుతించండి.

గ్రాడ్యుయేట్లు, స్టూడెంట్ల ఆత్మీయ ఎదుగుదల, పరిచర్య దర్శనం కొరకు, అందరి గ్రాడ్యుయేట్ పిల్లల రక్షణ, సిస్టర్ దెబోరా కుటుంబ ఆదరణ కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ల జాబ్ మరియు వివాహం కొరకు , రెగ్యులర్ కాంట్రిబ్యూషన్ కొరకు, గర్ల్స్ మినిస్ట్రీ లో గ్రోత్ గురించి ప్రార్థించండి.

**సౌత్ తెలంగాణ**

రీజినల్ కో ఆర్డినేటర్ – సహో॥ పి. సుందర్ రాజ్
డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్స్ –
నల్గొండ– సహో॥ రాబర్ట్
మహబూబ్‌నగర్ – సహో॥ విజయ్ కుమార్
స్టాఫ్ – సహో॥ ఓబులేసు, మహబూబ్‌నగర్, సహో॥ యస్. శ్రీనివాస్, నల్గొండ.

**నల్గొండ :**

కోదాడ లో జరిగిన 9 క్రిస్మస్ ప్రోగ్రామ్స్ లో దాదాపు 600 మంది స్టూడెంట్స్ అటెండ్ అయి, గాస్పల్ వినుటను బట్టి, స్ప్రికాన్ కు అటెండ్ అయిన మెంబర్స్ అందరి కొరకై స్తుతించండి.

క్రిస్మస్ ప్రోగ్రామ్స్ ఫాలో అప్ కోసం, సెమిస్టర్ పరీక్షలు రాసిన స్టూడెంట్స్ రిజల్ట్ కోసం, రెగ్యులర్ గా బిబియస్, ఇబియస్, ఎం.పి.సి.లు జరుగునట్లు, స్టూడెంట్స్ క్రమంగా మౌనధ్యాన సమయం మరియు వ్యక్తి గత ప్రార్థన జీవితం కలిగి వుండు లాగున, ఇజియఫ్ కుటుంబాల కోసం వారి ఉద్యోగంలో వారి పిల్లల చదువుల కోసం, ఆరోగ్యం కోసం, అవుట్ రీచ్ సెంటర్ల నిమిత్తం ప్రార్థన చేయండి.

**మహబూబ్ నగర్ :**

ఎం.వి.యస్, స్టడీ సర్కిల్ ఎం.బి.సి, మెట్టుగూడ జోన్లలో జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, ఫాలో అప్ కు అటెండ్ అయిన స్టూడెంట్స్ బట్టి స్తుతించండి.

బ్రదర్ కిరణ్ త్రోట్ ఇన్ఫెక్షన్ సర్జరీ నిమిత్తం, పాలమూరు యూనివర్సిటీ క్రిస్మస్ మరియు అవుట్ రీచ్ దేవరకొండ క్రిస్మస్ కొరకు ప్రార్థించండి.

**కోదాడ :**

జరిగిన 9 క్రిస్మస్ ప్రోగ్రామ్స్ లో ఇన్వాల్వ్ అయిన 12 మంది విద్యార్థులు, 4గురు సింగిల్ గ్రాడ్యుయేట్లు 4 ఫ్యామిలీస్ బట్టి, గడచిన సంవత్సరం అంతటితో దేవుని సహాయం కొరకు, స్ప్రికాన్‌కి వెళ్ళిన వారిని బట్టి స్తుతించండి.

ఇబియస్, బిబియస్, ఎం.పి.సి.లు క్రమంగా జరుగునట్లు, సీనియర్ అడ్వైజర్ ఫ్యామిలీ కొరకు, ఫిబ్రవరి లో జరుగు టెస్టిమొనీ రిట్రీట్ కొరకు, స్ప్రికాన్ కి వెళ్ళిన స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల కోసం, స్థానిక కుటుంబాలను బట్టి, మినిస్ట్రీ లో ఇన్వాల్వ్ అగుచున్న వారి ఆరోగ్యం మరియు జాబ్ విషయం లో దేవుని నడిపింపు మరియు వారి పిల్లల నిమిత్తం ప్రార్థించండి.

**చందూర్ :**

గర్ల్స్ మినిస్ట్రీ, సీనియర్ స్టూడెంట్స్ స్టడీస్ లో చక్కటి ప్రతిభ కనపరుచుటను బట్టి స్తుతించండి.

బాయ్స్ ఇబియస్ మరియు బిబియస్ ప్రారంభించునట్లు, సిస్టర్ అరుణ జాబ్, వివాహం కొరకు, సీనియర్ స్టూడెంట్స్ జాబ్స్ కొరకు, అవుట్ రీచ్ గా వున్న బోదంగిపర్తి లోని మంచికంటి యాదగిరి జూనియర్ కాలేజీ నిమిత్తం ప్రార్థించండి.

**మిర్యాలగూడ :**

డిసెంబర్ లో జరిగిన బాయ్స్, గర్ల్స్ క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి.

ఇబియస్ స్టార్ట్ అగునట్లు, ఎంపిసిలు క్రమంగా జరుగునట్లు, స్టూడెంట్స్ ఎగ్జామ్స్ కొరకు, సిస్టర్ రాణి యొక్క సుఖప్రసవం కొరకు, సిస్టర్ రాణి మరియు సిస్టర్ మమత ల ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**హుజూర్ నగర్ :**

జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, స్ప్రికాన్ కు అటెండ్ అయిన మెంబర్స్‌ను బట్టి స్తుతించండి.

ఫాలో అప్స్ కొరకు, స్ప్రికాన్ లో తీసుకున్న నిర్ణయాలను ఇయు, ఇజిఎఫ్ లో అమలుపరచునట్లు ప్రార్థించండి.

**అచ్చంపేట :**

సిస్టర్ జ్యోత్స్న విజయ్ టిఆర్‌టి లో సెలెక్ట్ అయినందులకు, స్ప్రికాన్ కు అటెండ్ అయిన డెలిగేట్స్‌ను బట్టి స్తుతించండి.

అచ్చంపేటలో ఇబియస్ స్టార్ట్ అగునట్లు, బ్రదర్ సునీల్ ఆరోగ్యం కొరకు, బ్రదర్ విజయ్ కుమార్ ట్రాన్సఫర్ కొరకు, సింగిల్ గ్రాడ్యుయేట్ల భవిష్యత్ కొరకు ప్రార్థించండి.



# Be A TOUCHSTONE

Behavior, Belief & Ministry

Text: Titus 2: 1-15vv

As general elections are swiftly approaching, all national and regional political parties are gearing up with their strategies and moves. At this crucial juncture, Priyanka Gandhi's entry to politics especially to Uttar Pradesh has drawn national attention. Congress party seems to be looking for new crowd puller to boost up their party morale. In fact our nation is desperately looking forward for people with integrity, with high moral standards, who are down to earth practical and more than any thing else who can reflect the perfect begotten son, the Lord Jesus Christ.

We are going through a series of crises. Institutes are supposed to protect the nations integrity and progress like Judiciary, banking, CBI and governance today are standing on sinking ground. Family institution that is safeguarding the moral values is also at the threat as adultery is no longer a punishable act. LGBT has taken new wings and film producers are in the business of releasing homosexual and lesbian oriented movies. We see an impending threat to the national integrity and to the next generation as well.

On the other hand, church, the body of Christ is facing internal and external challenges. External challenges from fundamentalists are in one way good as they are helping the church to get refined. But the internal challenges like wrong teaching, apostasy, degrading ethical values, power grabbing, gender issues, shallow leadership, passive preaching, lack of genuine love and unsanctified cultures and traditions are clearly noticed by the outsiders and they have many bad things to say about us.

In the light of the above challenges, we as Christians and more specifically as children of the living God have a great role to play in our society. We need to be like touchstone. Interestingly, touchstone is a tablet of finely grained dark materiel that is used to test the quality of precious metals like gold and silver. It is the standard on which every other material is tested of its quality.

Universally accepted and approved touchstone is the incarnate Word, our Lord Jesus Christ (Ephesians 4: 15v) and Inspired Word, our Holy Scriptures (II Timothy 3:16). We as born again Christians have to constantly look in to the perfect law that is living and active and which is sharper than any double -edged sword as it penetrates even to dividing soul and spirit, joints and marrow and it judges our thoughts and attitudes of our heart. How wonderful it will be if we check and compare our lives with the perfect touchstone on a daily basis, confess and renounce our weakness before God and grow and mature like the begotten with God's strength.

But what about the non-Christians and with whom does the world check and compare their lives? Who are their touchstones? The amazing and chilling answer is that the world compares their lives with Christians or in other words we are their touchstones. As the world don't believe either in Jesus or in the Holy Bible, they are left with no other option but to compare their lives with Christians.

The concept of touchstone and our unique position as touchstones is powerfully brought across the constituency with absolute clarity and practical application during our recently concluded spiritual life conferences. All glory to God for helping us to select such an apt theme for our edification. Thanks to our leaders and resource persons for their prayerful preparation and presenta-

tion. We have decided to publish few Bible expositions and devotions delivered during the five conferences in print form in the coming 11 issues starting from February 2019 so that we will be refreshed and reminded.

Our theme verse says " in every thing set an example by doing what is good. In your teaching show integrity, seriousness and soundness of speech that cannot be condemned, so that those who oppose you may be ashamed because they have nothing bad to say about us " Titus 2:7,8vv.

Apostle Paul takes unique route while writing his personal letter to Titus. His usual style in other pastoral and personal letters is to begin with basic doctrines or theology and then move swiftly to duties or commands. But in writing to Titus he takes the other way. This short letter consists of more practical exhortations and very few theological inputs. We shall see the overview of the letter briefly.

Our theme verse in consideration has to be looked from the context of entire chapter, in fact from the context of the whole letter itself. The reason Paul left Titus in the island of Crete is to straighten out what was left unfinished and to appoint elders in all towns. In the first chapter Apostle Paul emphatically commands Titus to appoint elders for all churches in all towns who have a very high standard of life. They must be blameless in their marriage and family, character and conduct and in doctrine and orthodoxy. In the second chapter Paul calls for church order and right living by all age group Christians and exhorts them to set living examples of our faith to contemporary society as touchstones .In the third and final chapter he calls for doing good works, things which are excellent and profitable for everyone.

We shall consider three crucial areas where we should be like touchstone namely in behavior, in belief and as blameless ministers, Titus 2nd chapter.

Firstly, our behavior system. The text includes all age group of Christians and Titus is asked to teach accordingly. We shall consider one after the other.

i. Paul begins with older men, Titus 2:2v. While most of the older men in general spend their lives in indulgence, in cutting silly jokes, in enjoying their second childhood, others live with out seriousness and purpose by wasting their time in watching television and live with shallow faith. But on the other hand Christian older men are expected to be temperate, worthy of respect, self- controlled and sound in faith. They should be dignified in their personality and mature as days pass by. They should command respect by their behavior.

ii. Paul talks about older & younger women, Titus 2: 3-5vv. Older women have given a three -fold task to play. Firstly they should be reverent i.e. they should be holy, set apart and focus on sacred things. They should keep a holy decency and decorum in clothing, gestures & speech. Secondly they should not be slanderers or gossipers stirring up disturbances. The island of Crete is filled with gossipers and liars who stir up lot of disturbance. Thirdly, they should teach and train young women. This specific command comes up in the light of the contemporary world that has changed a lot. Feminism and freedom are two words that seem to be inseparable. This new lifestyle is damaging many families and there teaching is creeping in to the church circles as well. Apostle Paul is asking older women to teach young women in seven specific areas.

a. Love their husbands: The Greek word he used is Phileo which talks about affection, care, tenderness and feelings with which wife should love her husband. It talks about love of will, heart and commitment.

b. Love their children: For women consecration is very important as they stay with in the four walls of the house and to love their children. Interestingly few working mothers have worked outside for a living and yet managed their homes in loving their husbands and children.

c. Self controlled: Women are to be self-controlled like any other group of people.

d. Pure: To be morally and sexually pure in thought, action and in relations.

e. Busy at home: They should be diligent, keep her home neat, clean, tidy including washrooms. Things should be order at home. No matter how much good she may accomplish outside if she neglects her home she brings reproach upon Christianity.

f. Kind: she should be kind basically to her husband and children and to outsiders as well

g. Subject to husbands: Ontologically speaking,wife and husband are equal and not independent of each other, but functionally we see subordination as they have different roles to play and they are not equal in that sense. Husband is the head of wife and wife should submit to her husband.

iii. Paul talks about the younger men, Titus 2:6v: Interestingly Paul gives only one specific commandfor young men that is they should be self -controlled. This is the age where their sexual drives are at zenith, in other words they are sexually more alive. We see lot of young men indulging in sexual sins. The contemporary

world is sexual driven by various factors like access to Internet, smart phones and YouTube. Watching pornography has become normal and today porn is available in the pocket. Unlike the world, Christian young men should practicing self- control and live a holy life that is possible with the strength given by our holy God. They should put their sexual drives under check and preserve for marriage. On the other hand many young people compromise with the system in order to move ahead in their profession and career. Unlike their contemporary youngsters, Christian young men should be like touchstones in there profession and in building career.

iv. Paul talks aboutour behavior in work place,Titus 2: 9-10vv: All Christians of all ages are equally exhorted to obedient to their masters in every thing, they should please them, not to talk back to them, not to steal from them, but they should live in such a way that they are fully trusted so that they can make the teachings about our Savior attractive. What a wonderful way to be a ‘ touchstone’ in our work place.

Secondly, our belief system, Titus 2:11-14vv. For instance, Paul writes a wonderful theological concept that is wrapped up in few sentences regarding the two Epiphanies of Christ. Epiphany means the glorious coming of Christ. His first coming is described as Epiphany of grace and that has appeared to all men for saving them from their sins. On the other hand Epiphany of glory talks about the reappearing of Jesus in his glory. These two Epiphanies teach us two important things. Negatively, to say no to ungodliness and worldly passions and positively to live self controlled, upright and godly lives. So we are constantly exhorted to look into both the windows simultaneously as we live between these two Epiphanies of Christ. We as Christians with this strong theological belief system can make a notable difference and be a ‘ touchstone’ in the contemporary world.

Finally, as blameless minister, Titus 2: 7-8vv. Apostle Paulexhorts Titus to be very careful as a minister of God. This exhortation is equally true to all leaders especially who minister the Word of God in their own capacity. Paul gives four fabulous areas where Titus has to show exemplary life.

i. Visual example in ethics – Titus has to be an example in every thing by doing what is good. Paul is not talking about good works as understood by many, but he asking him to be good in every thing.

ii. Veracity (accuracy) example in exegetics - Paul exhorts Titus to see that his teaching is not corrupted but asks him to teach with integrity. This talks volumes about our serious study or technically called as exegetics. Today we hear lot of teaching beingpreached through various media and sadly most of them lack serious exegetics.

iii. Verbal example in expression - Paul exhorts Titus to show seriousness and soundness in teaching the Word. The manner of preaching is to be taken seriously by the preachers. It is life and death issue for many listeners and we cannot be casual in our preaching style. Mr. John Nelson, one of the lay preachers, wrote of his first time experience in hearing John Wesley preach: “ It made my heart beat like the pendulum of a clock and when he did speak, I thought his whole discourse was aimed at me. When he had done, I said, “ This man can tell the secrets of my heart.”

iv.Virtuous (high standard) example in espouse/ support. As ministers of the Word, our life style is challenged. It should match with what we preach. We should live a high standard lives so that those who oppose us should be ashamed because they have nothing to say bad about us.

Jonathan Edwards, one of the greatest preachersever livedhad decided to live like a touchstone in his generation and he made a lasting impact down the centuries. Of his known descendants there were 13 college presidents, 65 college professors, 30 judges, 100 lawyers, 60 physicians, 75 army and navy officers, 100 pastors, 60 authors of prominence, 3 United States senators, 80 public servants in other capacities including governors and ministers to foreign countries, and one vice-president of the United States.

His wife Sarah Edwards is akind hearted and composed person. She is prayerful and a very hard working intelligent person. As wife,she knew her husband, respected his vision, she made a happy home for him and she made him sure of her steadfast love and care. As mother she brought up 11 children in all, prayed for them, took care of them in tending them, taughtthem stuides and helped them grow as resposnible citizens. As a home maker, she cut firewood, cooked good food , made clothes ,made candles, feed poultry. In ministry she was excellent in hospitality, packing food for travelers, counselling and teaching Godly matters.

It is greatly said about Sarah Edwards that ‘ has any mother contributed vitally to the leadership of a nation, more than Sarah Edwards?’Truly she is a ‘touchstone’ to be cherished and challenged .

Sudhir kumar gaddam
State Secretary , UESI-TS
Bible expostions, WT region
SPICON2019

## నా సాక్ష్యం

నా పేరు ఉష, మాది హిందూ కుటుంబం కావడం వల్ల నేను ఎక్కువగా విగ్రహాలను పూజించేదానిని. నాది చాలా ధృఢమైన మనస్తత్వం. ఎవరు ఏది చెప్పినా వినేదాన్ని కాదు. చాలా ఎక్కువగా విగ్రహారాధన చేసేదానిని. ఒక రోమన్ కేథలిక్ స్నేహితురాలు ఒకసారి నాకు కొత్త నిబంధన యిచ్చింది. నేను చదువుతూ అప్పుడప్పుడు చర్చికి వెళ్ళేదానిని.

నేను ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో ఒక సంఘటన జరిగింది. ఆ రోజు నా పుట్టిన రోజు. మా ఇంటి ప్రక్కన ఉన్న క్రొత్తగా పరిచయమైన ఇద్దరు స్నేహితురాళ్ళతో ఆ రోజు నా సంతోషాన్ని పంచుకుందామనుకున్నాను. నా పుట్టినరోజు అని వాళ్ళతో చెప్పినప్పుడు బీచ్‌కి వెళదామన్నారు. అప్పట్లో బీచ్‌కు వెళ్ళడమంటే నాకు చాలా ఇష్టం. అయితే మా ఇంట్లో నాకు అనుమతి దొరకడం చాలా కష్టం. అనుమతి కోసం అబద్ధం చెప్పాలని నిర్ణయించుకున్నాను. క్రిష్టియన్ స్నేహితులతో ప్రార్థనకు సరదాగా వెళ్ళివస్తానని చెప్పి వాళ్ళతో కలిసి బీచ్‌కి బయలుదేరాను. నా స్నేహితులతో పాటు ఇంకా కొంతమంది కూడా బయలుదేరారు. తరువాత తెలిసింది వాళ్ళు వాళ్ళ బాయ్ ఫ్రెండ్స్ అని. నాకెందుకో వాళ్ళతో కలిసి వచ్చినందుకు మనసులో కలతగా ఉంది. ఇంతలో మా నాన్న నాకోసం ప్రేమతో తెచ్చిన స్లిప్పర్స్ అలలతో సముద్రం లోపలికి వెళ్ళిపోయాయి. ఏడ్చుకుంటూ సముద్రం ఒడ్డున అటు ఇటూ తిరుగుతున్నాను. నాతో కలిసి వచ్చిన వారిలో అందరూ వెళ్ళిపోయారు. నేను, ఇంకో స్నేహితురాలు కలిసి ఇంటికి బయలుదేరాము. ఇల్లు దగ్గరవుతుంటే చాలా భయంగా ఉంది. నాన్న కొడతారు. అబద్ధం చెప్పి నేను ఈ కష్టాన్ని కొని తెచ్చుకున్నాను. ఆ రోజు నేను నా తప్పును తెలుసుకొని ప్రశ్చాత్తాపపడ్డాను. మా నాన్న ఆ రోజు నన్ను కొట్టలేదు. కానీ మందలించి వదిలేశారు. నేను చదువుతున్న కొత్త నిబంధన, అప్పుడప్పుడు చర్చికి వెళ్ళడం ఆ రోజు నేను పాపినని గ్రహించడానికి, యేసు క్రీస్తు పాపాలను క్షమిస్తాడని తెలుసుకోవడానికి, పాపాలు ఒప్పుకోవడానికి కారణమయ్యాయి. దేవునికి ఇష్టమైన జీవితం జీవించాలని తీర్మానించుకున్నాను. అప్పటి నుండి నా జీవితం చాలా మారిపోయింది. దేవుడు నన్ను ఆశీర్వదించాడు.

ఆంధ్రా యూనివర్సిటీలో పి.జి. కోర్సు చేయడానికి దేవుడు సహాయం చేశాడు. నేను స్థానిక విద్యార్థిని కావడం వల్ల నాకు హాస్టల్ సీటు రాలేదు. కానీ దేవుడు నా ప్రార్థన ఆలకించి నాకు హాస్టల్ సీటును అనుగ్రహించాడు. యూనివర్సిటీలో అమృత అనే స్నేహితురాలు ద్వారా నాకు ఇ.యు. పరిచయం అయింది. నేను బి.యిడి, యంఫిల్ పూర్తి చేయడానికి కూడా దేవుడు సహాయం చేశాడు. డిగ్రీ కళాశాలలో, కొంతకాలం హిందీ లెక్చరర్‌గా పనిచేశాను. తరువాత దేవుడు పూర్తికాల పరిచర్యకు నన్ను పిలిచాడు. ప్రస్తుతం కుటుంబంగా యుఇయఫ్ఐ–టియస్ స్టాఫ్‌గా నల్గొండలో విద్యార్థుల మధ్య పరిచర్య చేస్తున్నాము. మా కొరకు ప్రార్థించండి.


– సహోదరి ఉషశ్రీ, స్టాఫ్, నల్గొండ.

## Speak on Spicon'19

- కిలకిల కోకిల రాగాలతో పులకరించే ప్రకృతిలో విద్యార్థుల, గ్రాడ్యుయేట్ల రాకతో పరవశించిన ఫాతిమా
- అనుక్షణ వాక్యధ్యాన జీవితమే అద్భుత గీటురాయన్న అప్పలరాజన్న మరియు మనకొక మంచి మాదిరి
  గీటురాయన్న దేవిడ్‌జయకుమారన్న
- బండరాయి లాంటి హృదయాలను మోటురాయిలాంటి మనుషులను మార్చుటకై గీటురాయిగా రాటుదేలి
  పునాదిరాయిపై కట్టబడ్డ కట్టురాళ్ళు ఎన్నెన్నో
- అనిల్ అన్న అనుభవాలతో అందరికి ఆగని కన్నీళ్ళు!
  మోజెస్ అన్న మాటల్లో.... "తర్ఫీదు పొందని రెండవ తరం నాయకత్వం ఎన్నాళ్ళు ?"
- కేకలు లేని ప్రసంగంలో ఆకలి కేకలు చూపిన రమేష్ అన్న
  సమస్యలకు సరియైన సంబంధాలే సమాధానమన్న స్టాన్లీ అన్న
- విలువలు లేని ఈ వింతలోకంలో విజయసాధనకై, క్రీస్తు అనుకరణయే విరుగుడన్న విజయప్రసాదన్న
  విద్యార్థి లోకాన్ని విన్ అవడం... విరిగిన మనస్సుకే వీలన్న విజయలక్ష్మి అక్క
- నాన్‌వెజ్ రుచులతో నోరూరించిన నాణ్యమైన వంటకాలు
  డెలిగేట్స్ ఆతిథ్యమే ధ్యేయంగా 'నలిగిన' వాలంటీర్లు
- మరిచిపోలేని మధుర జ్ఞాపకాలతో నిండిన ఈ Spicon - 2019
  మనందరికి గీటురాయైన యేసుక్రీస్తులా మనల్ని మారుస్తుందని ఆశిస్తూ..

- M. Daniel (NIT Warangal)






# లింబ్స్ లేకున్నా లైఫ్ క్రీస్తుకే

## అవయవాలు లేని అద్భుత మనిషి

## నికోలాస్ ఉయిచిచ్

"చేతులు మరియు కాళ్ళు లేని మనిషిని దేవుడు వాడుకొనగలిగితే...ఆయన ఖచ్చితంగా, ఇష్ట పూర్వకంగా వున్న హృదయాలను వాడుకొనగలడు"

ఒక్కసారి మీ జీవితంలో కాళ్ళు, చేతులు లేకుండా ఉంటే ఎలా జీవించగలరో ఆలోచించండి. మీరు కోరిన స్థలానికి నడిచి వెళ్ళలేక, మీ కనీస అవసరాలను తీర్చుకోలేక, మీకు నచ్చిన వారిని హత్తుకోలేక ఉంటే మీ పరిస్థితి ఎలా ఉంటుంది? నికొలాస్ ఉయిచిచ్ ని ఒక్కసారి కలవండి. వైద్యుల నుండి ఎటువంటి సూచన గాని, హెచ్చరిక గాని రాకుండానే నిక్ 1982 వ సంవత్సరంలో ఆస్ట్రేలియా లోని మెల్బోర్న్ ప్రాంతంలో కాళ్ళు, చేతులు లేకుండా జన్మించాడు. అతని తల్లిదండ్రులు, కుటుంబం ఏ మాత్రం అధైర్యపడకుండా నిక్ ను జీవన పోరాటాన్ని ఎదుర్కొనే విధంగా పెంచాలనే నిర్ణయం తీసుకున్నారు. అతని ప్రారంభ జీవితం ఎంతో ప్రయాసతో కూడినది. తన బాల్యమంతా నిక్ పాఠశాలలో, బయట అనేక పోరాటాలను ఎదుర్కొన్నాడు. మానసికంగా క్రుంగుదల మరియు ఒంటరితనంతో పెనుగులాడాడు. మిగతా వారికంటే తాను ఎందుకు భిన్నంగా వున్నానో అర్థంకాక ఆశ్చర్యపోయేవాడు నిక్. తన జీవితంలో గల ఉద్దేశాన్ని పదే పదే ప్రశ్నించుకునేవాడు.

"దేవుని ప్రేమ చాలా వాస్తవమైనది దానిని నిరూపించుటకే ఆయన నిన్ను సృష్టించాడు"

**అద్భుతమైన ఆ రెండు వేళ్ళు :**

నిక్ కు ఎడమ వైపున చిన్న పాదం, దానికి రెండు వేళ్ళు అతుక్కుని ఉన్నాయి. ఆ రెండు వేళ్ళను వేరు చేస్తే చిన్న చిన్న పనులు చేసుకోడానికి ఉపయోగపడవచ్చనే ఉద్దేశంతో వైద్యులు ఆపరేషన్ చేశారు. అది విజయవంతమై భవిష్యత్తులో ఆ రెండు వేళ్ళే అతనికి కాళ్ళు, చేతులు లేని లోటును భర్తీ చేస్తాయి. కాళ్ళైనా, చేతులైనా అతనికి ఆ రెండు వేళ్ళే. వాటికేదైనా జరిగితే ఉన్న కాస్త ఆసరా కూడా పోతుందని భయపడేవాడు నిక్.

"దేవుడు ఏమి ఇచ్చాడని కాదు, నీవు ఏ దారి ఎంచుకున్నావన్నదే ముఖ్యం"

**చట్టంలో మార్పు :**

ఎనిమిదేళ్ళ వయస్సులో నిక్ ను స్కూల్ లో చేర్పించాలని అతని తల్లిదండ్రులు భావించారు. కాని వికలాంగులు సాధారణ పాఠశాలలో చదవకూడదనే నిబంధనలు ఆస్ట్రేలియా చట్టం లో ఉన్నాయి. కాని అతని తల్లి కోర్టులో అందరిలా తెలివి తేటలు ఉన్న పిల్లవాడు చదువుకోడానికి అంగవైకల్యం ఎందుకు అడ్డువస్తుంది' అని పిటిషన్ వేసింది. కోర్టు అతని

తెలివితేటలను పరీక్షించి అతనిని సాధారణ పాఠశాలలో చదవడానికి అనుమతిని ఇచ్చింది. ఈ చట్టం ద్వారా అనేక మంది వికలాంగులకు సాధారణ పిల్లలతో కలిసి సమానంగా చదువుకునే అవకాశం కలిగింది. ఆ దేశంలో అంగవైకల్యం ఉన్నా సాధారణ పిల్లలతో సమానంగా చదివే అవకాశం పొందిన తొలి విద్యార్థిగా నిక్ గుర్తింపు పొందాడు.

"పోరాటము ఎంత ఎక్కువగా ఉంటే విజయము అంత మహిమకరంగా ఉంటుంది"

**పాఠశాలలో పోరాటం :**

స్కూల్ లో చేరబోతున్నాడని తెలిసినపుడు ఎంతో సంతోషించాడు. స్కూల్లో పిల్లలు ఏడిపించకుండా రాత్రికి రాత్రే తనకు కాళ్ళు,చేతులు రావాలని దేవుని ప్రార్థించాడు. కాని అలా జరగలేదు. భయపడుతూనే స్కూల్లో అడుగుపెట్టిన నిక్ ను చూసి పిల్లలంతా దూరంగా వెళ్లిపోయారు. అతని పైకి పెన్సిళ్ళు, స్కేళ్ళు విసురుతూ "ఏలియన్' అంటూ ఆట పట్టించారు. ఈ అవమానాలు తట్టుకోలేక అతడు చనిపోవాలని ప్రయత్నించాడు. అక్కడే ఉన్న స్విమ్మింగ్ పూల్ లోనికి దూకేసాడు. కాని చనిపోతానన్న బాధను భరించలేక నిక్ ఈదడానికి ప్రయత్నించాడు. అతడు ఈదగలడని ఎవరూ ఊహించలేదు. ఆ క్షణం నుండి తన ప్రతికూలతలను ప్రక్కనబెట్టి తనలోని సానుకూల అంశాలపై దృష్టి పెట్టాడు నిక్. తరువాతి దినాలలో నిక్ సర్ఫింగ్, స్కీయింగ్ వంటి జల క్రీడలలో తరచూ సాధారణ వ్యక్తులతో కలిసి పోటీపడేవాడు.

"నేను ఓడిపోతే, మరలా మరలా ప్రయత్నిస్తాను... నీవు కూడా మరలా ప్రయత్నిస్తావా?"

**జీవన నైపుణ్యాలకై సాధన :**

తాము లేకుండా నిక్ తన స్వంతగా పనులు చేసుకోడానికి అతని తల్లిదండ్రులు ఎన్నో విషయాలలో అతనిని సాధన చేపించారు. అతడు మొదట కంప్యూటర్ నేర్చుకోవడానికి ప్రయత్నించాడు. తన రెండు వేళ్ళ సాయంతో కీ బోర్డు పైన టైప్ చేయడం సాధన చేసాడు. కొన్నాళ్ళకు నిమిషానికి 45 పదాలు టైప్ చేసే స్థాయికి వచ్చాడు. నిక్ అందరిలా చదవగలడు, రాయగలడు, ఈదగలడు కాని చిన్నతనంలో అందరి ముందు మాట్లాడటానికి ఎంతో భయపడేవాడు. ఇది గమనించిన ఒక పాస్టర్ తరచూ తనతోపాటు నిక్ ను చర్చికి తీసుకెళ్ళి అక్కడ అందరికి అతని ప్రతిభ గురించి వివరించాడు. నిక్ చేత స్వయంగా ఆ నైపుణ్యాలు అతడు ఎలా సాధించాడో చెప్పించాడు. ఆవిధంగా అతడు ఆ తరువాతి దినాలలో కొన్ని లక్షల మంది ప్రజలను ప్రోత్సాహపరిచే వక్తగా తనకు తెలియకుండానే తర్ఫీదు పొందాడు.

"నీకు సామర్థ్యము లేని ప్రతిదానిలో నీకున్న సవాళ్ళను జయించుటకు అవసరమైన దానికంటే నీవు ఎక్కువగా దీవించబడ్డావు"

**ఉన్నత విద్య మరియు ఎన్.జి.వో స్థాపన :**

నిక్ అకౌంటింగ్ మరియు ఫైనాన్షియల్ ప్లానింగ్ లో డ్యుయల్ డిగ్రీని పూర్తి చేసాడు. అతనికి ఉద్యోగ మివ్వడానికి అనేక సంస్థలు ముందుకు వచ్చినప్పటికీ అతడు 'లైఫ్ వితవుట్ లింబ్స్' అనే పేరుతో ఒక ఎన్.జి.వో ను స్థాపించాడు. అతడు అనేకులకు స్ఫూర్తినిచ్చే విధంగా సెమినార్లు నిర్వహించేవాడు. దానివలన వచ్చే ఆదాయంలో చాలా భాగాన్ని వికలాంగులకు చదువు, ఉపాధి అవకాశాలను కల్పించడానికి వినియోగిస్తున్నాడు.

"నన్ను కలిసిన వారికి యేసును పరిచయం చేయడం మరియు వారు ఆయనను ప్రభువుగా, రక్షకునిగా ఆహ్వానించడం.....నా యొక్క గొప్ప ఆనందము"

**నిక్ ఆత్మీయజీవితం :**

బాల్యంలో మానసికంగా కృంగుదలతో, మార్చలేని తన స్థితిపై తనకే కోపంతో, ఎవరినీ నిందించలేక తనలో తానే మథనపడేవాడు నిక్. సండే స్కూల్లో దేవుడు అందరిని ప్రేమిస్తాడు మరి యు సంరక్షిస్తాడని నేర్చుకున్నాడు. కానీ ప్రేమించే దేవుడు నన్ను మాత్రం ఎందుకు ఇలా చేశాడు? నాలో ఏదైనా తప్పిదం ఉందా? నేనొక్కడినే ఇంత అసహజంగా ఎందుకు ఉన్నాను ? అని తనలో తానే ప్రశ్నించుకునేవాడు. తాను తన చుట్టూ ఉండే వారి కి భారంగా ఉన్నానేమో అని తలంచేవాడు. తాను లేకుంటే వారందరూ బాగుంటారని తెలుస్తూ అతి చిన్న వయస్సులో తన జీవితాన్ని ముగించాలని భావించాడు. కాని అతని తల్లిదండ్రులు మరియు కుటుంబం అతనిని ఓదారుస్తూ, కావలసిన బలాన్ని , ధైర్యాన్ని ఇస్తూ అన్నివేళలా అండగా నిలబడ్డారు. అతడు అనేక సార్లు అవహేళనకు గురై ఆత్మ న్యూనతకు లోనయ్యేవాడు. కాని దేవుడు అతనిలో తనలాగా అంగవైకల్యం తో పోరాడేవారికి స్ఫూర్తినిచ్చే విధంగా తన కథను వారితో పంచుకోవాలనే ఆశను కలిగించాడు.

జీవితంలో ఎంతటి సవాలును ఎదుర్కొన్నా దేవుడు దానిని ఆశీర్వాదకరంగా మారుస్తాడు అనే విషయాన్నీ పంచుకునేవాడు. ప్రతి ఒక్కరూ వారి సామర్థ్యతకు తగినట్లు సంపూర్తిగా జీవిస్తూ వారి ఆశయాలు మరియు కలలను సాకారం చేసుకోవాలని నిక్ అందరినీ ప్రోత్సాహపరుస్తుంటాడు. ఏ విషయాన్ని

శాశ్వతంగా భావించరాదనే మొదటి పాఠాన్ని తెల ుసుకున్నాడు నిక్. ‘ దేవుని ప్రేమించే వారి జీవితాలలో మేలుకే అన్ని సమకూడి జరుగుతాయి’ అనే వాక్యం అతని హృదయంలో చొచ్చుకొనివెళ్లి అతడు అదృష్టము, మంచి అవకాశము అనే విషయాలపై ఆధారపడకుండా నిలబెట్టింది.

దేవుని ఉద్దేశం లేకుండా మన జీవితాలలో ఆయన ఏదీ జరగనివ్వడు అని బలంగా విశ్వసిస్తాడు నిక్. అతడు తన 15 వ ఏట యోహాను 9 వ అధ్యాయాన్ని చదువుతుండగా అందులో గ్రుడ్డివాని విషయంలో అతని ద్వారా దేవుడు మహిమపరచబడటానికే అనే విషయాన్ని తెలుసుకొని తన జీవితాన్ని సంపూర్తిగా దేవునికి సమరి ్పంచాడు. తాను సంపూర్తిగా స్వస్థత పొందాలని మొదట తలంచేవాడు కాని దేవుని చిత్తములో మాత్రమే అది సాధ్యమని ,దేవుడు తన సమయంలో, తన చిత్త ప్రకారం సమస్తము చేస్తాడని అర్ధము చేసుకున్నాడు. ప్రస్తుతం అందరికీ భిన్నంగా ఎంతో అద్భుతంగా దేవునిచే వాడబడుతున్నాడు.

ఒక ప్రోత్సాహపరిచే వక్తగా అతడు అనేక సదస్సులలో పాల్గొని ప్రసంగించాడు. ముఖ్యంగా యువతను ప్రోత్సహించాలనే ఆశను అతడు కలిగి యున్నాడు. దేవుని ప్రేమకు, నిరీక్షణకు తాను ఒక మంచి సాక్ష్యం అని అతడు విశ్వసిస్తాడు. మనము దేవున్ని ఒక పెట్టెలో పెట్టి బంధిస్తాము. మన సామర్థ్యత, అనుకూలత బట్టి దేవునికి కొంత సేవ చేయాలని అనుకుంటాము. కాని ఆ విధంగా మనము దేవుని సేవించలేము. మనము దేవునికి మనలను అప్పగి ంచుకొని , దేవుని పనికి సన్నద్ధత తెలుపుతూ ఆయన సామర్థ్యం మీద అధారపడినపుడే దేవుడు మన ద్వారా పనిచేస్తాడు అని తెలియజేస్తాడు నిక్. నిక్ ఒక మంచి విశ్వాసి. అతడు ఎక్కడకు వెళ్ళినా దేవుని సువార్తను పంచుకోవాలని తహతహలాడుతాడు. తాను ఏదో ఒక శాఖకు చెందినవాడుగా గుర్తింపు పొందడానికి ఇష్టపడడు నిక్.

“జీవితములో నీకు నిర్ణయం తీసుకునే ఒక అవకాశం ఉన్నది. చేదైనదా లేక శ్రేష్టమైనదా .........? శ్రేష్టమైనది ఎంచుకో, చేదైనది మరచిపో.”

**నిక్ రచనలు మరియు ఇతర అభిరుచులు :** నిక్ అనేక పుస్తకాలను రచించాడు. “Life without limits: Inspiration of a ridiculously good life” అనే పుస్తకం 2010 లో ప్రచురించబడి 30 పైగా భాషలలో తర్జుమా చేయబడింది. Life’s greater purpose అనే DVD ఆతని గృహం మరియు సాధారణ జీవితాన్ని వివరి స్తూ తీసిన డాక్యుమెంటరీ 2005లో విడుదల చేశారు. 2012 నుండి అతడు ప్రతి సంవత్సరం ఒక పుస్తకాన్ని ప్రచురిస్తూ ఉన్నాడు.

2005 లో Life without Limbs అనే అంతర్జాతీయ సంస్థను స్థాపించాడు. Attitude is Altitude అనే secular motivational company ని కూడా ప్రారంభించాడు. ఇతడు 2010 లో నటించిన “The Butterfly circus” అనే లఘుచిత్రం Method Fest Independent Film Festival లో అతనికి ఉత్తమ నటునిగా అవార్డు లభించింది. నిక్ పెయింటింగ్ మరియు డ్రమ్స్ వాయించడంలో కుడా ఎంతో మక్కువ చూపిస్తాడు.

ప్రతిభావంతుడైన నిక్ సోషల్ మీడియా ను ఒక మాధ్యమంగా చేసుకొని తన పరిచర్యను దేవుని మహిమకై అత్యంత వేగంగా అనేక ప్రజల యొద్దకు తీసుకెళ్ళాడు. అతడు ఫేస్ బుక్, ట్విట్టర్ , యూ ట్యూబ్ లలో స్వయంగా తన పరిచర్య వివరాల ను తెలియజేస్తాడు.

**నిక్ కుటుంబ జీవితం :** తనకు జీవితంలో అసలు వివాహం అవుతుందా అని తలంచే నిక్, టెక్సాస్ కు చెందిన కానే మియహర (Kanae Miyahara) అనే జపాన్ సంతతికి చెందిన అమెరికా యువతిని 2012 ఫిబ్రవరి 12 న వివాహం చేసుకున్నాడు. వారికి Dejan Levi , Kiyoshi James అనే ఇద్దరు కుమారులు Olivia Mei , Ellie Laurel అనే కవల కుమార్తెలు జన్మించారు. వారు ప్రస్తుతం కాలిఫోర్నియా లో నివాసం ఉంటున్నారు.

**ముగింపు :** అవయవాలు అన్నీ సక్రమంగా ఉన్నా నేను దేనికీ పనికిరాను, నేను ఏదీ చేయలేను అనుకునే వారు ఎందరో. ఈనాడు అనేకులు లక్ష్యసాధనపై శ్రద్ధ చూపకుండా అన్నీ ఉన్నా ఏమీ చేయలేనివారుగా మిగిలిపోతున్నారు. అంగవైకల్యం తో జన్మించినా తనలోని ప్రతిభను గుర్తించి దానితో ఏదైనా సాధించి దేవునికి మహిమకరంగా జీవించవచ్చనే స్ఫూర్తిని నింపుతూ అనేక దేశాలలో క్రీస్తు సువార్తను ప్రకటిస్తూ పరిచర్య చేస్తున్న నిక్ జీవితం ప్రతి ఒక్కరికీ సవాల్.

(అంతర్జాలంలోని సమాచారం ఆధారంగా పై వ్యాసం రాయబడింది. నిక్ పరిచర్య గురించి ఆసక్తిగలవారు https://www.lifewithoutlimbs.org/ అనే వెబ్ సైట్ మరియు https://www.facebook.com/NickVujicic/ అనే ఫేస్ బుక్ పేజీ నుండి మరింత సమాచారం పొందగలరు)

**– సిస్టర్.రూత్ వినయ్, రంగారెడ్డి జిల్లా.**

# SPICON'19 సంక్షిప్త నివేదిక

## సెంట్రల్ తెలంగాణ



వర్డ్ అండ్ డీడ్ హైస్కూల్, హయత్‌నగర్ నందు 12 నుండి 15 జనవరి'19 వరకు స్పిరిచ్యువల్ లైఫ్ కాన్ఫరెన్స్'19 జరిగింది. 660 మంది డెలిగేట్లు హాజరయ్యారు. వీరిలో 115 కుటుంబాలు, 190 మంది సింగిల్ గ్రాడ్యుయేట్లు, 190 మంది విద్యార్థులు ఉన్నారు. 50 మంది వాలంటీర్లు పనిచేశారు. కిడ్స్ కింగ్‌డమ్‌లో 120 మంది చిన్నారులు ఉన్నారు. కీనోట్ అడ్రస్ సహో. యం. క్రిష్ణయ్య, పార్ట్‌నర్‌షిప్ ఇండియా, హైదరాబాద్ ఇవ్వగా సహో. రజనీకాంత్, హైదరాబాద్, సహో. యం.యన్. రవి కుమార్, నెల్లూరు ఎక్స్‌పొజిషన్స్, డివోషన్స్ వరుసగా తీసుకున్నారు. ఆత్మీయ, ఆర్థిక అవసరాలు తీర్చిన దేవుని స్తుతిద్దాము.



## ఈస్ట్ తెలంగాణ

విద్యదీప్తి, ఫాతిమానగర్, ఖాజీపేట నందు 11 నుండి 14 జనవరి'19 వరకు ఈస్ట్ తెలంగాణా ఆత్మీయ సదస్సు జరిగింది. 106 మంది విద్యార్థులు, 41 మంది సింగిల్ గ్రాడ్యుయేట్లు, 40 కుటుంబాలు, 57 మంది చిన్నారులు పాల్గొన్నారు. సహో. రమేష్, ఢిల్లీ ఉదయకాలపు వాక్యోపదేశాలు అందించగా, సహో. డేవిడ్ జయకుమార్ సాయంకాలపు వాక్యధ్యానం అందించారు. ప్రారంభంలో సహో. అప్పలరాజు, హైదరాబాద్ కీనోట్‌అడ్రస్‌లో కాన్ఫరెన్స్ థీమ్ 'టచ్ స్టోన్' గురించి వివరించారు. ప్లీనరీ సెషన్లు,సెమినార్‌లు ఆసక్తికరంగా జరిగాయి. డెలిగేట్లు ప్రార్థనా పూర్వకముగా భవిష్యత్ ఆత్మీయజీవితం విషయంలో, పరిచర్య విషయంలో తీర్మానాలు చేసుకున్నారు. ఆత్మీయ, ఇతర అవసరాలను తీర్చి, బలపరచిన ప్రభువును స్తుతిద్దాం.

## వెస్ట్ తెలంగాణ



తెలంగాణా స్టేట్ స్టడీ సెంటర్, జిన్నారం నందు 11 నుండి 14 జనవరి'19 వరకు స్పైకాన్'19 జరిగింది. 120 మంది విద్యార్థులు, 53 మంది సింగిల్ గ్రాడ్యుయేట్లు, 61 కుటుంబాలు, 85 మంది చిన్నారులు పాల్గొన్నారు. సహో. ఎ.జె. ఆనంద్‌రాజ్, ఎక్సిక్యూటివ్ సెక్రటరి, యు.ఇ.యస్.ఐ. టి.యస్. కీనోట్ ఇవ్వగా, ఎక్స్‌పొజిషన్స్ సహో. జి. సుధీర్‌కుమార్, స్టేట్ సెక్రటరీ, యు.ఇ.యస్.ఐ. టి.యస్., డివోషన్స్ సహో. ఎ.యస్. ఐజక్, మహబూబ్‌నగర్ తీసుకున్నారు. రీజియన్ అవసరాలాకనుగుణంగా మాట్లాడిన దేవుని ఆరాదిద్దాము.

## నార్త్ తెలంగాణ



హెవెన్ ఆఫ్ హోప్ స్కూల్, మంచిర్యాల నందు తేది 11 నుండి 14 జనవరి'19 వరకు స్పిరిట్యువల్ లైఫ్ కాన్ఫరెన్స్ జరిగింది. సహోదరి శాంత కుమారి, హైదరాబాద్ ఎక్స్‌పొజిషన్స్ తీసుకున్నారు. సహో. జె.యస్.ఎ. జూలియస్, బెంగుళూరు డివోషన్స్ తీసుకున్నారు. 51 కుటుంబాలు, 33 సింగిల్ గ్రాడ్యుయేట్లు, 29 మంది విద్యార్థులు, 62 మంది చిన్నారులు పాల్గొన్నారు. కీనోట్ అడ్రస్‌తో సహో. ఆనంద్, మంచిర్యాల కాన్ఫరెన్స్‌ను ప్రారంభించారు. కాన్ఫరెన్స్ థీమ్ వర్స్ తీతుకు 2:7,8 ఆధారంగా దేవుడు ఆత్మీయ అవసరాలను తీర్చాడు. దేవునికే మహిమ కలుగును గాక.

## సౌత్ తెలంగాణ



సౌత్ తెలంగాణా రీజనల్ స్పైకాన్'19 తేది 12 నుండి 15 జనవరి '19 వరకు సంజీవిని ట్రస్ట్, మల్లేపల్లి, నల్గొండ నందు జరిగింది. సహో. పి. జాన్ విక్టర్, కర్నూలు డివోషనల్ మెసేజెస్ అందించగా సహో. పి. జాన్‌పాల్, హైదరాబాద్ ఎక్స్‌పొజిషన్స్ అందించారు. కీనోట్‌లో సహో. పి. సుందర్ రాజు, రీజనల్ కో ఆర్డినేటర్ కాన్ఫరెన్స్ థీమ్ తీతుకు 2:7,8ని వివరించారు. 31 కుటుంబాలు, 34 మంది సింగిల్ గ్రాడ్యుయేట్లు, 73 మంది విద్యార్థులు, 50 మంది చిన్నారులు కాన్ఫరెన్స్ నందు పాల్గొన్నారు. 14 మంది వాలంటీర్లు పనిచేశారు. నలుగురు స్టాఫ్ ఆత్మీయ విషయాలలో సహకారం అందించారు. అన్నీ విషయాలలో సమృద్ధిని యిచ్చిన దేవునికి వందనములు.




# ఇది 'మన కథ'

అది భాగ్యనగరములో యాక్టివ్ మినిస్ట్రీ జరిగే జోన్. ఈ జోన్ పేరు వినగానే వినీత్ ఎవరికీ గుర్తుకు రాకమానదు. చాలా యాక్టివ్ మెంబర్. గవర్నమెంట్ ఉద్యోగి. తన భార్య సుహాసినిది కూడా సర్కారు కొలువే. వీరికిద్దరు పిల్లలు. పెద్దవాడు రమేష్. ఇంజనీరింగ్ సెకండియర్ చదువుతున్నాడు. చిన్నబాబు సురేష్ ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఏ క్యాంపు అయినా ఈ కుటుంబం దగ్గరుండి అన్నీ చూస్తారు. సుహాసిని కూడా బైబిల్ స్టడీస్ తీసుకోవడం, ఇ.జి.ఎఫ్.లకు క్రమం తప్పకుండా అటెండ్ అవడం చేస్తుంది. ఇటు చర్చిలో కూడా వీరి పార్టిసిపేషన్ ఎంతో ఎంకరేజింగ్‌గా ఉంటుంది. సిటీ కల్చర్‌కు ఏమాత్రం తక్కువ గాకుండా ఎంతో మోడ్రన్‌గా ఉంటారు.

అర్థము చేసుకొని మసలుకొంటు, కుటుంబ విషయంలో, పరిచర్యలో పాలిభాగస్తురాలైన భార్య, తెలివి గల ఇద్దరు పిల్లలు, సర్కారు కొలువులు, సొంత ఇల్లు, బ్యాంక్ బ్యాలెన్స్, కారు, విద్యార్థి పరిచర్య కోసం ఎప్పుడూ తన ఇంటి తలుపులు తెరిచి ఉంచే ఇల్లు. తన కుటుంబం గురించి అనుకున్నప్పుడల్లా తనకే ముచ్చటగా అనిపిస్తుంది. తన పిల్లల పైన వినీత్‌కు అపారమైన నమ్మకం.

బైబిల్ స్టడీస్, ప్రాక్టికల్ టాక్స్, డివోషన్స్, ఎక్సోజిషన్స్, ఒక్కటేమిటి ? వీటి ప్రిపరేషన్‌లో చాలా బిజీగా ఉంటాడు. వీలయినపుడల్లా దగ్గరలోని బాయ్స్ హాస్టల్‌కు వెళ్తాడు. అక్కడ కూడా బైబిల్ స్టడీస్ చాలా రెగ్యులర్. సునీల్ అక్కడ సీనియర్ ఇ.యు. స్టూడెంట్. మినిస్ట్రీలో ఎంతో ఇన్వాల్వ్ అవుతుంటాడు. వినీత్ అన్నతో కొన్ని విషయాలు షేర్ చేసుకోవాలి అనుకున్నాడు. బైబిల్ స్టడీ అయిపోగానే పని ఉందంటు వినీత్ వెళ్ళిపోయాడు. రోజులు భారంగా గడుస్తున్నాయి సునీల్‌కు, తన పరిస్థితి తలచుకుంటే చాలా బాధగా ఉంది. ఈ సమస్య నుండి బయటికి రాలేకపోతున్నాడు. దానికి ఒకే ఒక్క కారణం అన్ని హంగులున్న ఆండ్రాయిడ్ సెల్ ఫోన్. తన స్టడీస్‌కు ఉపయోగకరంగా ఉంటుందని తన తల్లిదండ్రుల ను ఒప్పించి కొనిపించుకున్నాడు. రాను రాను దాన్ని ఉపయోగించే తీరు మారింది. తన అరచేతిలో ఇమడాల్సినది అతన్నే తన అరచేతిలో పెట్టుకొని ఆడిస్తున్నది. రూంలో అందరూ నిద్రపోతున్నా తను మాత్రం గంటలు గంటలు మేల్కొని రంగుల ప్రపంచాన్ని చూడడం, చూడవద్దని అనుకుంటూనే చూడరాని దృశ్యాలు, చిత్రాలు చూడటం తర్వాత వేదన పడటం మామూలు అయిపోయింది.

ఆ హాస్టల్‌లో తనను అందరూ గౌరవిస్తారు. సిన్సియర్ స్టూడెంట్ అనే ముద్ర కూడా ఉంది. తన పరిస్థితి అయితే చెప్పలేనంత దారుణంగా ఉంది. తన మార్పు ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడుతున్నాడు. రోజూ బైబిల్ చదివే ఆ సమయంలో కూడా బైబిల్ చదవాలనిపించడం లేదు. తన మనసు సెన్సిటివిటీని కోల్పోతున్నట్లు గ్రహించగలిగాడు.

''మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురించు నిమిత్తం ఏర్పర్చబడిన వంశమును రాజులైన దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు."– 1 పేతురు 2:9 చదవగానే ఎంతో ఆశ్చర్యం.... విచారం... సంతోషం.... దు:ఖం పొంగుకొచ్చాయి. దిగ్గున లేచి 'దేవా! నేను క్షమించలేనంత గొప్ప పాపిని' అంటూ మౌనంగా రోదించాడు. ఇన్నాళ్ళు అందరినీ ఎలా నమ్మించగలిగాడో, నటించగలిగాడో అన్ని కళ్ళముందు కదులుతుండగా మనసంతా చేదుగా అన్పించింది. 'నేను నీకు దూరంగా పారిపోతుంటే కూడా నన్ను నీ సొత్తుగా చేసుకున్నావు.

నీవంటి మంచి దేవునికి నాలాంటి వాడు కుమారుడా ?' అనుకుంటూ, 'దేవా నన్ను క్షమించు పాపపు వలలో చిక్కకుండా నాకు సాయం చెయ్యి. నన్ను క్షమించినందుకు నీకు వందనాలు' అంటూ ప్రార్థించాడు.

వినీత్ అన్నకు ఫోన్ చేయాలనిపించింది అన్నీ అన్నతో షేర్ చేసుకోవాలనుకున్నాడు. ఫోన్ తీశాడు. ఈ ఫోన్‌ను సరిగా ఉపయోగించుకొనే మనసివ్వు అని ప్రార్థిస్తూ అన్నకు ఫోన్ చేసి వీలయితే ఒకసారి రమ్మని చెప్పి ఫోన్ పెట్టేశాడు. హాస్టల్‌కు దగ్గరలోనే తన ఇల్లు ఉండటం వలన చాలా త్వరగానే వచ్చేశాడు వినీత్. ఇద్దరూ నదుస్తూ అందరికీ కాస్త దూరంగా కూర్చున్నారు.

ఇంత త్వరగా నన్ను రమ్మనడానికి కారణమేంటి ? అన్న రీతిగా సునీల్ వైపు చూశాడు. సునీల్ మెల్లగా తన పెదవి విప్పి ఒక్కొక్కటి తన గురించి చెప్తూ అన్న ముఖ కవళికలను గమనిస్తున్నాడు. ఏ మార్పు లేదు. క్యాజువల్‌గా వింటున్నట్లు అన్పించింది. అన్నకి ఇలాంటివి అన్ని కొత్తవి కాదు తనలాంటి వారినెందరినో చూసి ఉంటాడు అనిపించింది. క్వయిట్ టైం మీనింగ్ ఫుల్‌గా చేసుకో దేవుడే నిన్ను గైడ్ చేస్తాడు అని కామన్‌గా చెప్పే మాటలు చెప్పి పైకి లేచాడు. వినీత్ చాలా కామన్‌గా, క్యాజువల్‌గా చెప్పినా సునీల్‌కు మాత్రం ప్రోత్సాహాన్ని, ధైర్యాని, బలాన్నిచ్చాయి.

పోయిన సం॥ ఇ.సి.కి అటెండయ్యి దేవుని సొంత రక్షకునిగా అంగీకరించిన ఓ తమ్ముడు సరయిన ఫాలోఅప్ లేకనే మళ్ళీ లోకములో కలసిపోయాడు. డ్రగ్స్‌కు కూడా అలవాటు పడ్డాడు. ఈ పూట సునీల్ తనతో చాలా విషయాలు షేర్ చేసుకున్నాడు. తనపట్ల నాకు భారం, బాధ్యత కల్గదే? ఇలా ఒకదాని వెనుక ఒకటి అలోచిస్తూ యూ టర్న్ దగ్గర ఎదురుగా వస్తున్న కార్‌ను తప్పించబోయి డివైడర్‌కి ఢీకొని అటువైపు రోడ్డుపై పడిపోయాడు. దేవుడికి వినీత్ పట్ల అపారమైన కృప, ప్రణాళికను బట్టి ప్రాణాపాయం లేకుండా బయటపడ్డాడు. దీని ఫలితంగా పనులకు, పరిచర్యకు దూరమయ్యి ఇంట్లో ఉంటూ విశ్రాంతి తీసుకొంటున్నాడు. తీరకలేకుండా ఉంటూ ఇంట్లో కూడా సరిగా ఉండని తన భర్త కాలు ఫ్యాక్చర్ అయి అలా మంచంపైన ఉండటం చూసి సుహాసిని చాలా కృంగిపోయింది. దేవునిలో తాను ఓదార్పు పొందుతూ అన్ని పనులు తానే చూసుకుంటూ పోతుంది.

ఇంట్లో ఉంటూ తన పర్సనల్ లైఫ్ గురించి ఆలోచిస్తున్నాడు వినీత్. దేవుని పని చేస్తున్నాననే భ్రమలో దేవునికి దూరంగా ఉన్నావా? నేను చేసే పరిచర్య అంతా లెక్కల కోసమేనా? ఎక్కడ ఏ అవసరత ఉందో? ఎక్కడ నా అవసరత ఉందో తెలుసుకోలేని అయోమయంలో ఉన్నానా ? మాసిదోనీయుని పిలుపును గుర్తించలేక, పరిశుద్ధాత్మ నడిపింపును కూడా కోల్పోయానా ? అని అన్నీ గుర్తుచేసుకుంటూ బాధపడుతున్నాడు. నా మనసెందుకు మొద్దుబారిపోయింది. స్టూడెంట్స్ వారి పరిస్థితులు చెప్పుకుంటే నా మనసెందుకు స్పందించదు? 'నా పిల్లలు బాగుంటే చాలు' అనే భావం అంతర్గతంగా ఉండి పోయిందా ? అలా అనుకుంటూ హఠాత్తుగా ఏదో గుర్తొచ్చిందో, అనుమానమొచ్చిందో గానీ, తన పెద్దబాబు రమేష్ అల్మరా వైపు వెళ్ళాడు తన గాయపడిన కాలును ఈడ్చుకుంటూ. ఆత్రంగా అక్కడ ఉన్న వస్తువులను చెల్లాచెదురు చేసి వెదకసాగాడు, తను ఊహించింది జరగకూడదనుకుంటూ. దానికి కారణం రమేష్‌లో ఈ మధ్య చాలా మార్పు వచ్చింది. ఎవరితో మాట్లాడకుండా తన రూంలోనే ఉంటున్నాడు. పుస్తకాల అడుగున కొన్ని సిరంజీలు, మందు ప్యాకెట్లు కనిపించాయి. వాటిని ఎప్పుడూ చూడకపోయినా అవి ఏంటో గుర్తించగల్గాడు. తన చేతుల్లో ఉన్న డ్రగ్స్‌కు సంబంధించిన వస్తువులు చూస్తుంటే తన గుండెనెవరో బలంగా పిండి వేస్తున్నట్లు అన్పించి, ఎలుగెత్తి పెద్దగా ఏడ్వాలనిపించింది. అలా చేయలేక మోకాళ్ళ మీద కూలబడ్డాడు. తన గాయాన్ని కూడా లెక్క చేయక. తన కట్టుకున్న అందమైన ముచ్చటైన కుటుంబం కూలిపోతున్నట్లు రోదించాడు. సరిగ్గా అదే సమయానికి, ఎవరో తలుపు కొట్టడముతో కళ్ళు తుడుచుకొని కాళ్ళు ఈడ్చుకుంటూ వెళ్ళి తలుపు తీశాడు ఎదురుగా సునీల్.

తన బాధను దిగమింగడం సాధ్యం కాక, సునీల్‌ను కౌగిలించుకొని కుమిలి కుమిలి ఏడ్చాడు. తమ్ముడూ! నన్ను క్షమించు. సమస్య నా దగ్గరికొచ్చేంత వరకు మీ సమస్యలను అర్థము చేసుకోలేకపోయాను అంటూ ఏడ్చాడు. సునీల్‌కు వినీత్ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కాలేదు. వినీత్ కాలు నుండి కారుతున్న రక్తాన్ని చూసి నడుచుకుంటూ కుర్చీలో కూర్చోబెట్టి సపర్యలు చేయసాగాడు. వినీత్ ఇంకా రోదిస్తూనే జరిగిన విషయాన్ని అంతా సునీల్‌కు వివరించాడు. సునీల్ ఒక్కక్షణం దిగ్భ్రాంతి పొంది వెంటనే సర్దుకొని అన్నను ఓదార్చాడు. చాలాసేపు కలిసి ప్రార్థించారు.

నశిస్తున్న కళాశాల విద్యార్థులకు సువార్త అందించడం వారిని క్రీస్తు శిష్యులుగా చేయడం మన దర్శనం, మన బాధ్యత కాదా ? విద్యార్థులు ఎవరైనా సరే (ఇంట్లో వారైనా, బయటి వారైనా) వారందరి కోసం ప్రభువు ప్రాణం పెట్టలేదా ? అని ఒకరికి ఒకరు ఆదరించుకొన్నారు.

దేవా! నీవు మాకిచ్చిన దర్శనాన్ని క్షణం కూడా మరువకుండా నమ్మకంగా నీకాడిని మోయడానికి సాయం చెయ్యి అంటూ ప్రార్థించారు.

– సహోదరి శ్యామలా కృపారావు,
ఏ.జి.జోన్.



# Heart Attack

**1. What is the meaning of 'Hypertension', 'Brain Stroke', 'Heart Stroke' ?**

A. **Hypertension** means increase in blood pressure (BP)

**Brain Stroke** (Cerelsro vascular accident) Block in cerebral arteries which supply blood to different parts of the brain. This causes damage to the brain leading to paralysis of one half of the face, hand and leg and in different ways.

**Heart Stroke** (Myocardial infaction) Block in coronary arteries which supply the heart muscle causing damage and death of heart muscle.

**2. Heart diseases - is it heriditory of general disease ?**

A. It can be hereditary and also due to other causes like

1.Hypertension (BP)
2.Diabetes Millitus (Sugar)
3.Dyslipidemia (Increase in cholestrol in Blood)
4.Obesity
5.Smoking
6.Age

**3. How can we identify this disease ? What are the general symptoms ?**

A. 1. Chest pain - Central chest pain (or) heaviness in the chest which radiates to left hand / neck/ back
2. Giddiness
3. Palpitations
4. Breathlessness

**4. What is Stent ? What is its use ?**

A.When patients had heart attack, doctor will do angigram. This will show how much block is there in coronary arteries. Depending on the block they will put a stent in the blocked coronary artery which is a metal mesh and will expand inside the artery and prevents closing of the artery.

**5. What is 'bypass' surgery ?**

A. If there is severe block in coronary arteries a healthy artery or vein from the body is taken and connected to the blocked artery. This connected (grafted) artery bypasses the blocked portion of the coronary artery.

**6. What are the precautions (diet) for a heart patient ?**

A. 1. Life style modifications :-
a. regular exercises
b. reducing weight
c. diet low in fat, salt, red meat (pork, beef, mutton)
d. rich in fruits, vegetables, fibre
2. Good control of hypertension, diabetes mellitus
3. Correction of dyslipodemia

- Dr. Srivani Brahamaiah, Siddipet.



# అధ్యయనమెళుకువలు

తెలంగాణ ముద్దుబిడ్డల తొలి సంధ్య "విద్యార్థి వెలుగు" ద్వితీయ వార్షిక సంచికకు గులాబీల స్వాగతం.

NEET, JEE నుండి, CIVILS, Banks, SSC, TSPSC, వరకు ప్రతి సీటు/పోస్టుకు 800 నుండి 1000 మంది అభ్యర్థులు పోటీపడుతున్న నేటి పరుగులో "మార్పు చెందిన విద్యార్థులు కళాశాలల్ని ప్రభావితం చేయడం" ఒక పెద్ద సవాల్.

కాని "నా కృప నీకు చాలును" అన్న మన ప్రభువు సహాయంతో క్రింద వివరించిన "అధ్యయన మెళుకువలు" (స్టడీ టెక్నిక్స్) పాటిస్తే ఉత్తమ ప్రతిభ తథ్యం.

అవి:
1. ప్రణాళిక (Planning)
2. సిద్ధపాటు (Preparation)
3. పున:శ్చరణ (Revision)

## 1. ప్రణాళిక:

ఇంత వరకు ఎంత చదివాను? ఇంకా ఎంత చదవాలి? ఏ సబ్జెక్టులో నేను బలహీనంగా ఉన్నాను? ఏ సబ్జెక్టు బాగా చదవగలను? అని స్వీయ పరిశీలన చేసుకొని, ప్రణాళిక రచించుకోవాలి.

పరీక్షలకు నెల లేదా కనీసం 15 రోజుల ముందే చదవడం పూర్తయ్యేట్టు టైం – టేబుల్ వేసుకుని, మీరు తరచుగా చూసేచోట అంటించాలి. క్రమం తప్పకుండా పాటించాలి. వాయిదా వెయ్యవద్దు.

చదవడానికి ఒక నిర్దిష్టమైన స్థలాన్ని ఎంచుకోండి. రూం లేదా లైబ్రరీ లేదా హాస్టల్ కి కొంత దూరంలో ప్రశాంతమైన స్థలం ఏదైనా సరే. కానీ ప్రతీరోజు అదే స్థలంలో చదవండి, అది జ్ఞాపక శక్తికి ఏకాగ్రతకు ఎంతో ఉపకరిస్తుంది.

పాఠ్య పుస్తకాలు, రఫ్ నోట్సు, పెన్ / పెన్సిల్, వాటర్ బాటిల్, వంటి అవసరమైన ప్రతీది అందుబాటులో ఉంచుకొండి. ఫోన్ ఖచ్చితంగా స్విచ్ ఆఫ్ చేయండి.

మీ EU/Zone లో విద్యార్థులందరూ ఒకే సమయాన్ని పరిచర్యకు కేటాయించాలి ఉదా: 5pm - 7 pm మిగతా సమయంలో అందరూ చదవాలి. ఫలితంగా ఎవరి ప్రణాళిక డిస్టర్బ్ కాదు.

## 2. సిద్ధ పాటు (Preparation) :

* Skimming: సరస్సు ఒడ్డున నిలబడి విసిరిన రాయి నీటి ఉపరితలాన్ని స్పృశిస్తూ ఎంత వేగంగా వెళుతుందో మనకు తెలుసు కదా! అలాగే సిలబస్/పాఠాన్ని పాఠంలోని ముఖ్యాంశాలను, ముఖ్య పదాలను పెన్సిల్/పెన్ తో గుర్తిస్తూ వేగంగా చదవడాన్ని 'స్కిమ్మింగ్' అంటారు. సమగ్ర విషయ పరిజ్ఞానం కోసం ఇది ఎంతో అవసరం 'స్కిమ్మింగ్' ద్వారా పాఠ్యాంశం పై సమగ్ర అవగాహన ఏర్పడుతుంది.

* Studying: (అధ్యయనం): వేగంగా చదివేసిన పాఠ్యభాగాల్ని 1.పరిశీలనగా 2.అర్థం చేసుకొంటూ వివరంగా చదవాలి. సమయాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైనప్పుడు ఇంటర్ నెట్లో సంబంధిత డాక్యుమెంటరీ / వీడియో చూడాలి. స్నేహితుల్ని, ఉపాధ్యాయుల్ని, ప్రశ్నలడిగి సందేహాలు నివృత్తి చేసుకోవాలి. సమయం నిర్దేశించుకొని కంబైన్డ్ స్టడీ చేయడం ఎంతైనా ఉత్తమం.

* విరామం : ప్రతి 40–50 నిమిషాలకు విరామం తప్పనిసరి. కేవలం 5 ని.లు విరామం కూడా ఎంతో శక్తిని నూతనంగా ఇస్తుంది.

* Note Making: అధ్యయనం చేసిన ముఖ్యాంశాలతో నోట్సు తయారు చేసుకోవడం ఎంతో లాభదాయకం. చదివింది అసలు మరిచిపోకుండా ఉండటానికి ఇది అత్యంత శక్తివంతమైన సాధనం.

* Mind Maps : దృశ్యరూపంలో ఉన్న సమాచారాన్ని మెదడు వేగంగా గ్రహిస్తుంది, నిక్షిప్తం చేసుకుంటుంది. కావున సంక్లిష్టమైన విషయాల్ని Mind Maps తేలిక చేస్తాయి. మనకు అర్థమయ్యేలా ఏ విధంగానైనా సరే Mind Maps చిత్రీకరించుకోవచ్చు.

* Acronyms : పెద్ద జవాబులు నేర్చుకొనుటకు గుర్తుంచుకోవడానికి చిన్న చిట్కా ఇది. వివిధ అంశాల్లోని మొదటి పదాలను లేదా ముఖ్యపదాలను కలిపి రాసుకునే చిన్న పదమే Acronym.

ఉదా : తెలంగాణ పది జిల్లాలు "మన మెని అక ఖవ హైర"అనే Acronym తో గుర్తుంచుకోవచ్చు.

* Flash Cards : ఆటోలో వెళ్తున్నప్పుడో, క్యూలో నిలుచున్నప్పుడో బాగా ఉపయోగపడే సాధనం Flash Cards. చిన్న Card పై రాసి, జేబులో ఉంచుకొన్న ఈ ఫార్ములాలు, సిద్ధాంతాలు, నియమాలు ఎన్నటికీ మర్చిపోము.

## 3. పునశ్చరణ (Revision)

పరీక్షల్లో విద్యార్థులు విఫలమవడానికి ప్రధాన కారణం Revision చెయ్యకపోవడమే అని ఒక సర్వే వెల్లడించింది. పరీక్షల్లో సత్ఫలితాలు పొందాలంటే పునశ్చరణ అనివార్యం.

## ముఖ్యాంశాలు:

* ప్రతిరోజు అల్పాహారం తప్పకుండా (Breakfast) తీసుకోవాలి. అది ఏకాగ్రతను బలోపేతం చేస్తుంది.

* Study early & spread it out : ఒకే రోజు పది గంటలు చదవటం కంటే పది రోజులు ఒక్కోగంట చదవడం 100 రెట్లు ఉత్తమం. చివరి నిమిషం లో రివిజన్ ఒత్తిడిని పెంచుతుంది తప్ప ఫలితం ఇవ్వదు. ప్రతిరోజు రివిజన్ చెయ్యడాన్ని Spacing అంటారు. విషయాల్ని మరచిపోకుండా ఉండటానికి ఇది చాలా ప్రభావవంతమైన పద్ధతి.

* Test yourself : సబ్జెక్టుకు సంబంధించిన ప్రీవియస్ పేపర్లకు జవాబులు వ్రాయడం. Mock testలు వ్రాయడం, quiz పద్ధతులు మనల్ని మనం పరీక్షించుకొనుటకు తోడ్పడతాయి.

* Teach someone: నేర్చుకున్న విషయాలు ఇతరులకు బోధిస్తే విషయ పరిజ్ఞానం పై పట్టు కోల్పోము.

* 6–7 గంటల నిద్ర, కొంత వ్యాయామం మెదడును చురుకుగా ఉంచుతాయి.


క్రీస్తు శిష్యునిగా, "అధ్యయన మెలకువలు" నీ జీవితంలో భాగమవ్వాలి. ప్రభువు సహాయం కోసం ప్రార్థించు. యాకోబు 1:5 అప్పుడు ఈ లోకం నీలో క్రీస్తు వెలుగును చూస్తుంది. నిన్ను కొనియాడి ప్రభువును మహిమ పరుస్తుంది.

శుభాశీస్సులు.

– డిపార్ట్ మెంట్ ఆఫ్ కెరీర్ గైడెన్స్
యు.ఇ.యస్.ఐ–టి.ఎస్.

PUZZLE



**నిలువు : –**

1. ఇశ్రాయేలును ఆకర్షించి అరణ్యానికి తీసుకెళ్ళిన లోయ పేరు ఏమిటి ?
2. ఎవరి దూడను దేవుడు విసర్జించాడు ?
3. ఎవరికి దేవుడు చిమ్మెట పురుగు వలె ఉన్నాడు ?
4. ఇశ్రాయేలు ఏ పుష్పం వలె ఉంది ?
5. హోషేయ మొదటి కుమారుని పేరు ఏమిటి ?
6. పాప క్షమాపణ కోసం ఎఫ్రాయిము ఏమి కట్టింది ?
7. ఏ చెట్టువలె ఇశ్రాయేలు సౌందర్యంగా ఉంది ?

**అడ్డం : –**

8. తన బలముతో దేవునితో పోరాడినదెవరు ?
9. హోషేయ భార్య పేరు ఏమి ?
10. హోషేయ కుమార్తె పేరు ఏమి ?
11. గోమేరు తండ్రి ఎవరు ?
12. విస్తారంగా వ్యాపించిన ద్రాక్ష చెట్టుతో ఎవరు సమానం ?
13. దేవుడు ఇశ్రాయేలు వద్దకు ఎలా వచ్చాడు ?
14. యుద్ధం రోజున బేతర్బేలును పాడు చేసింది ఎవరు ?
15. దేవుడు ఎలాంటి చెట్టువంటివాడు ?

Please send your answers to editorvv2018@gmail.com on or before 25th of this month.

**విజేతలు**

1. వినోద్ బాబు, యల్.బి. నగర్
2. టి. స్వప్న తుకారాం, రాజన్న సిరిసిల్ల
3. పార్వతి సాంబిరెడ్డి, రంగారెడ్డి
4. కృపాకర్ పుప్పాల, యల్.బి. నగర్
5. ప్రేమ సదానందం, మంచిర్యాల
6. జ్యోతి డేవిడ్ రాజ్, జగిత్యాల
7. డి. తిరుమల, జమ్మికుంట
8. స్నేహలత సత్యనారాయణ, మెదక్
9. ప్రసన్న కుమార్, అమీర్‌పేట్
10. సంతోష ఇమ్మానుయేలు, సంగారెడ్డి
11. పి. రాణి జగదీష్, నల్గొండ
12. శ్యామల అమర్, నాచారం
13. మేరిస్వర్ణ విటేకర్, మంచిర్యాల
14. యన్. మోహన్, స్టాఫ్, కరీంనగర్
15. జి. రవికుమార్, పఠాన్‌చెరువు

**జనవరి '19 సంచిక పజిల్ జవాబులు**

| నిలువు | అడ్డం |
|---|---|
| 1. ఇనుపకాడి | 3. నెబూజరదాను |
| 2. డెబ్బది సంవత్సరములు | 4. ముప్పదిఒకటి |
| 3. నెబుకద్నెజరు | 5. ఆకాశరాణి |
| 4. ముప్పది మూడు | 7. నీతి చిగురు |
| 6. రామా | 9. యెహోయాకీము |
| 8. బారూకు | 11. ఎబెద్మెలేకు |
| 10. సిద్కియా | |

గత సంవత్సరమంతా పజిల్‌ను సిద్ధపరచిన సహోదరి అరుణ రవికుమార్, స్టాఫ్, కామారెడ్డి గారికి కృతజ్ఞతలు. – ఎడిటర్

– సహోదరి రూత్ వినయ్, రంగారెడ్డి

## కోశాధికారి కలం నుండి...

జబ్బయి కుమారుడైన బారూకు ఆసక్తితో బాగు చేసెను. – నెహెమ్యా 3:20

ప్రియమైన UESI-TS సభ్యులందరికి ప్రభువైన క్రీస్తునామములో శుభములు.

గత మాసము మన రాష్ట్రము అంతటా జరిగిన SPICON-2019 లలో గొప్ప దేవుడు మన అందరితోనూ ఎంతో స్పష్టముగా ఆయన కొరకు TOUCHSTONE లా ఉండాలని తన వాక్యము ద్వారా చాలా స్పష్టముగా మాట్లాడినారు. దైవజనుడైన నెహెమ్యా జెరూసలేం గోడలు నిర్మించే పనిలో తాను ఒక మాదిరిగా ముందుండి నడిపించాడు. అందుకే అయన గొప్ప నాయకుడు అయ్యాడు. అప్పటి ప్రజలు కూడా ప్రభు పనిలో పాల్గొన్న విధానము చూస్తే చాలా ఆశ్చర్యము వేస్తుంది. ఎవరి ఇంటిముందున్న గోడను లేక గేట్‌ను వారు తమ సొంతపనిలా ఎంతో జాగ్రత్తగా, కుటుంబము అంతా కలిసి నిర్మించినట్లుగా చూస్తాము. కొంతమంది చూస్తే వారి కుమారుల సాయముతో లేక కుమార్తెల సాయముతో గోడలను బాగు చేసినట్లు చూస్తాము. ఆ పనిని వాళ్ళు సొంతం చేసుకొని దానికి కావలసిన వనరులు అది డబ్బేకాని, సమయమే కాని, వారికున్న తలాంతులే కానీ పూర్తిగా వాడినట్లు చూస్తాము. బారూకు ఐతే ఎంతో ఆసక్తితో బాగు చేసేను అని ఉంది. (నెహెమ్యా 3:20) మరి మనము ఎలా ప్రభువు పనిలో నిమగ్నమవుతున్నాము అనేది పరిశీలించుకుందాము. మనముందున్న నశించిపోతున్న విద్యార్థులను చేరుకునే పనిలో అత్యవసరం వుంది అని గమనిద్దాము.

అదే విధముగా మన స్టడీ సెంటర్ నిర్మాణపు పనులలో కూడా మనమందరము ముందుకు రావాలని EGFs ను గత సంవత్సరము కలిసి అవసరాలను తెలియపరిచినపుడు మనలో చాలా మంది ముందుకి వచ్చి పాల్గొన్నారు. మరియు over a period of time contribute చేస్తామని దేవుని సన్నిధిలో తీర్మానించుకున్నాము. 2nd phase పనులు జరుగుతున్నాయి. కాబట్టి ప్రభువు సన్నిధిలో ఆసక్తితో ప్రార్థించాలని మరియు ప్రేరేపించిన కొలది ఆయన పనిలో పాల్గొనాలని మనవి చేస్తున్నాను.

**స్తుతించండి :**

1. స్టాఫ్‌కు సకాలములో 100% జీతములు ఇవ్వగలిగిన దాన్ని బట్టి.
2. ఎంతో త్యాగపూరితంగా ప్రభుపనిలో పాల్గొంటున్న స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్, స్టాఫ్ అందరిని బట్టి.

**ప్రార్థించండి :**

1. ప్రతి నెల బడ్జెట్ రూ. 7లక్షల కొరకు.
2. స్టడీ సెంటర్‌లోని డైనింగ్ హాల్ మరియు మీటింగ్ హాల్ పనులకు అవసరమైన మొత్తము 60 లక్షల గురించి.

ప్రశ్న 5 : సంవత్సరంలో ఒక్కసారైనా Local Treasury ని Zero చేసి Amount అంతటిని State/National కి పంపించడానికి ఏనెల బాగుంటుంది?
జవాబు : మార్చి నెలతో మన కార్యక్రమాలన్ని పూర్తి అవుతాయి. కనుక మార్చి, ఏప్రిల్, మే నెలలలో ఏదో ఒక నెలలో పంపించవచ్చు.

ఇట్లు,
క్రీస్తులోమీ సహోదరుడు,
డి. అనీల్ కుమార్

### UESI-TS MONTHLY REQUIREMENT - Rs. 7.0 Lacs.
### JANUARY - 2018

| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
|---|---|---|---|
| Opening Balance | 434:00 | Camps & Conferences | 10,000:00 |
| General Fund | 5,16,413:00 | Field Staff Salary | 4,53,047:00 |
| Staff Support | 57,000:00 | Repairs & Maintenance | 7,742:00 |
| SWF | 13,200:00 | Office Rent | 12,800:00 |
| | | Office Staff Salary | 51,504:00 |
| | | TS-EGF | 3000:00 |
| | | Bihar | 16,000:00 |
| | | UESI | 25,000:00 |
| | | Health Insurance | 7,800:00 |
| | | Closing Balance | 154:00 |
| **TOTAL** | **5,87,047:00** | **TOTAL** | **5,87,047:00** |

# ఏమైందో ! ఏమో !

పెద్దోడాయన
గొప్ప నాయకుడు
మహామేధావి
అపార అనుభవజ్ఞుడు
మంచి ఆలోచనాపరుడు
మాటల నేర్పరి
ఏమైందో ఏమో!!??
నేను చెప్పిందే జరగాలంటాడు
నాకు తెలిసే చెయ్యాలంటాడు
నేను చేసిందే పద్ధతంటాడు
తనని విస్మరిస్తే తన తడాఖా చూపిస్తాడు
ఆయనకెవరూ చెప్పరు, ఎవరు చెప్పినా వినడు
నాకు తెలియందేముందనుకుంటాడు
నా అనుభవం ముందు వాడెంతంటాడు
అనుభవాన్ని నటనకు, ఆలోచనని చాతుర్యానికి వాడుతున్నాడు
ఆయన నాటిన విత్తనాలు కలుపు మొక్కలయ్యాయి
ఆయన మాటలకి గాయపడిన గుండెలెన్నో
ఆయన చాదస్తానికి సహవాసం విడిచిన వారెందరో
ఆయన మాదిరికి మార్గం తప్పిన వారెందరో
ఆత్మీయ గర్వం ఆవరించిందేమో !
నటనే జీవితమైపోయిందేమో !
చెయ్యాల్సింది చాలా ఉన్నా, చేసింది చాలనుకున్నాడేమో !
ఎంతో పేరున్నా గుర్తించబడాలనే యావ చావలేదేమో !
ఆశయాలు చచ్చిపోయి అనుభవాలతో మిగిలిపోయాయేమో !
ఏమో ఎవరికి తెలుసు ఏమైందో !!??
ఆ.. ఇది కలా... నా కలలో నన్ను నేను చూసుకున్నాను
నా భవిష్యత్తును ఇంకెవరూ అలా చూడకూడదనుకున్నాను
అందుకే... ఆయన పాదాల దగ్గర ఓ తీర్మానం చేసుకున్నాను
ఏది ఏమైనా లెక్కప్పజెప్పాలిగా, నా(నీ) జీవితానికో రోజు !
తేరి చూసుకోవాలి నిలుస్తానో(నిలుస్తావో) లేదో అగ్ని పరీక్షకారోజు ?

– సహో. టి. నానిబాబు,
ఐడిపిఎల్ జోన్.

Edited Printed and Published by Mr. Sudhir Kumar Gaddam for UESI-TS Publication Trust, Flat No.107, Archana Enclave, Near Mahindra Hills Cross Road, East Marredpally, Secunderabad-500026 and Printed at Marvellous Printers, Nallakunta, Hyderabad.